

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 30, జూన్ 2025 16 పేజీలు




42 శాతం రిజర్వేషన్లు అమలుకు డిమాండ్

రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఎన్నికలు జరగనివ్వం

90 బీసీ కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం

ఆమోదించిన బిల్లును అమలు చేయాలి

స్థానిక పోరులో సత్తా చాటేందుకు సమాయత్తమవుతున్న బీసీలు

## పోరుకు బీసీ సంఘాలు

2 లో..

# సన్నద్ధం



ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సిద్ధమవు తున్నాయి. నెల రోజుల్లో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి. పలువురు రాజకీయ నాయకులు కలిసినచోట రిజర్వేషన్ల గురించి చర్చించుకోవడం జరుగుతుంది. సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు రిజర్వేషన్లు నిర్ణయించే అంశంపై గత నాలుగైదు రోజులుగా రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి. ఒకవైపు స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో బీసీ సంఘాలు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో అమలు చేసి తీరాల్సిందేనని పట్టుపడుతున్నాయి.



2వ పేజీలో...

## అన్ని పార్టీలు మారిన చరిత్ర

# కొండా దంపతులది

వరంగల్‌లో అన్ని స్థానాలు మీరే గెలిపిస్తే పరకాలలో ఎందుకు చిత్తుగా ఓడిపోయావు .. దమ్ముంటే సొంత పార్టీ పెట్టి అభ్యర్థులను గెలిపించు కొండా మురళిపై బసవరాజు సారయ్య ఫైర్

వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త : వరంగల్ కాంగ్రెస్‌లో రోజురోజుకు మాటల మంటలు పెరుగుతూనే ఉన్నాయి.. శనివారం గాంధీభవన్లో క్రమశిక్షణ సంఘం ముందు కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై వరంగల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ఫైర్ అయ్యారు. ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ నాయకులు సమావేశం అనంతరం కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులతో బసవరాజు సారయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు.

## కొడుకా దామోదరా..

# కడసారి చూపైన సూడరా...!!



2వ పేజీలో...

**తాడ్వాయి ప్రభాతవార్త**

కొడుకా దామోదరా అవ్వను సూసెందుకు ఒకసారైన రమ్మని, తల్లి బతుకవ్వ బోరున విలపించసాగెను, కూలెవిధంగా గుడిసె ఉంది, చావుబతుకుల్లో నేను ఉంటిని, కనిపెంచిన కొడుకు నన్నువదిలి అడవిబాట పట్టెను, బువ్వపెట్టె వాల్లె లేకపాయె, కాల్వపెల్లి సందర్శించిన విలేకర్లకు బడె దామోదర్ అలియాస్ చనవత తల్లి బతుకవ్వ కన్నీటిపర్యంత మైంది.

అవ్వను వదిలి అడవి బాట పట్టెను..

కూలే విధంగా ఇల్లుండె..

కనికరించేవాల్లు కరువాయె..

బతుకవ్వ బతుకు కష్టమైనది..

పోలీసు పెద్దసారొచ్చి బువ్వకు కావల్సినవి ఇచ్చెను..

ఆ సారు కడుపు సల్లగా ఉండాలని బతుకవ్వ దీవించె..


## నేడు పదవి విరమణ శుభాకాంక్షలు

గత 40 సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ విద్యా శాఖలో ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా సేవలందించి, ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది కొత్తగూడె మండల కేంద్రంలో గిరిజన బాలికల సంక్షేమ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీ కొమ్మిడి రవీందర్ రెడ్డి - నిర్మల దేవి GHM

ఉమ్మడి కొత్తగూడ మండల తోటి ఉపాధ్యాయ ఉద్యోగులకు, ఐటీడీఏ ఉన్నత అధికారులకు, ఉద్యమకారులకు, ఉద్యోగ సంఘ నాయకులకు, ఆదివాసి సంఘ నాయకులకు, రాజకీయ వివిధ పార్టీ నాయకులకు రవీందర్ రెడ్డి పదవి విరమణ కృతజ్ఞతలు తెలిపారు.



శ్రీ కొమ్మిడి రవీందర్ రెడ్డి

నిర్మల దేవి GHM

# పోరుకు బీసీ సంఘాలు సన్నద్ధం

**42 శాతం రిజర్వేషన్లు అమలుకు డిమాండ్**

**రిజర్వేషన్లు అమలు చేయకపోతే ఎన్నికలు జరగనివ్వం**

**90 బీసీ కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం**

**ఆమోదించిన బిల్లును అమలు చేయాలి**

**స్థానిక పోరులో సత్తా చాటేందుకు సమాయత్తమవుతున్న బీసీలు**

**ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి హైకోర్టు ఆదేశాలతో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలకు సిద్ధమవు తున్నాయి. నెల రోజుల్లో గ్రామపంచాయతీ సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేయాలని హైకోర్టు ఆదేశించడంతో ఎన్నికల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయి. పలువురు రాజకీయ నాయకులు కలిసినచోట రిజర్వేషన్ల గురించి చర్చించుకోవడం జరుగుతుంది. సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు రిజర్వేషన్లు నిర్ణయించే అంశంపై గత నాలుగైదు రోజులుగా రాజకీయ పార్టీ నాయకుల్లో చర్చలు మొదలయ్యాయి. ఒకవైపు స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో బీసీ సంఘాలు మాత్రం 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థలు ఎన్నికల్లో అమలు చేసి తీరాల్సిందేనని పట్టుపడుతున్నాయి. అమలు చేయకపోతే ఎన్నికలను జరగనివ్వమని తమ సత్తా ఏమిటో చూపిస్తామని అంటున్నారు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్లు అమలు సాధ్యపడు తుందా అనేది సందేహంగా మారింది. ఈ క్రమంలోనే బీసీ సంఘాలు మాత్రం 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తునా న్నయి. లేనిపక్షంలో స్థానిక సమరంలో బీసీలు ఐక్యత రాగాన్ని ప్రదర్శించి రాజకీయ పక్షాలకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా 50శాతం పైచిలుకు ఉన్న సంగతి తెలిసిందే. ఎంతోకాలంగా రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళనలు చేపట్టారు. గల్లి నుంచి ఢిల్లీ దాకా ఉద్యమాలను నిర్వహించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి కూడా తెచ్చారు. సుదీర్ఘ పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వము బీసీ రిజర్వేషన్ బిల్లును రాష్ట్ర శాసనసభలో ఆమోదించింది. ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారు. కానీ స్థానిక సంస్థల్లో అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బీసీ సంఘాలు అంటున్నాయి. ఈనెల 28న హైదరాబాదులో జరిగిన బీసీ సంఘాల సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమించడంతోపాటు ఎన్నికలను జరగనివ్వమని 90 బీసీ కుల సంఘాలు తీర్మానించాయి. ఏకగ్రీవంగా తీర్మానం చేసిన అనంతరం బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఏర్పాటు చేయాలని ఢిల్లీకి పంపి రిజర్వేషన్లు బిల్లుకు ఒకే చెప్పే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు. రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నేతలంతా ఏకగ్రీవంగా తీర్మానించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు



చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించారు. అఖిలపక్ష బృందాన్ని వెంటనే ఢిల్లీకి పంపాలని కోరారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు. బిల్లును రాష్ట్రపతికి పంపడంతో పాటు ఒకే అయ్యేవిధంగా చూడాలంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో పూర్తిస్థాయి బాధ్యత వహించాలంటున్నారు. బీసీల ఓట్లతోనే ఎన్నికల్లో గెలుపొంది రాజకీయ పదవులను పొందుతున్నారని బీసీ సంఘాల నేతలు అంటున్నారు. తాము కూడా రాజకీయంగా ఎదగాలని పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని ఈ నేపథ్యంలో చేసిన పోరాట ఫలితంగా 42 శాతం రిజర్వేషన్లు బిల్లు శాసనసభ ఆమోదించిన నేపథ్యంలో కేంద్రం నుండి కూడా అనుమతి వచ్చేలా చూడాలంటున్నారు. జరగబోయే ఎన్నికల్లో ఆయా స్థానాల్లో తమకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారము పోటీ చేసి తమ సత్తాను చాటుకునేందుకు బీసీ సంఘాలు నిర్ణయించాయి. రిజర్వేషన్లు అమలు ప్రభుత్వానికి సవాల్ గా మారింది. అమలు చేయకపోతే బీసీల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుందని ప్రభుత్వం అభిప్రాయ పడుతుంది. శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆందోళన కూడా చేపట్టారు. రెండు మాసాలు గడిచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లభించలేదు. సెప్టెంబర్ 30 నాటికి స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలని కోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రభుత్వం మరోసారి అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి రిజర్వేషన్ బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికల్లో కొంతమేరకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఎన్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్రంలో 50శాతం పైచిలుకు కలిగిన బీసీ జనాభాకు సంబంధించి రిజర్వేషన్లు అమలు చేయకపోతే ప్రయోజనం ఉండదు. వారంతా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే అవకాశం ఉంటుంది.

## అన్ని పార్టీలు మారిన చరిత్ర కొండా దంపతులది

**వరంగల్‌లో అన్ని స్థానాలు మీరే గెలిపిస్తే పరకాలలో ఎందుకు చిత్తుగా ఓడిపోయావు**

**దమ్ముంటే సొంత పార్టీ పెట్టి అభ్యర్థులను గెలిపించు**

**కొండా మురళిపై బసవరాజు సారయ్య ఫైర్**

**వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త :** వరంగల్ కాంగ్రెస్ లో రోజురోజుకు మాటల మంటలు పెరుగుతూనే ఉన్నాయి.. శనివారం గాంధీభవన్లో క్రమశిక్షణ సంఘం ముందు కొండా మురళి చేసిన వ్యాఖ్యలపై వరంగల్ లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య ఫైర్ అయ్యారు. ఆదివారం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ నాయకులు సమావేశం అనంతరం కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వరంగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులతో బసవరాజు సారయ్య మీడియా సమావేశంలో మాట్లాడారు. 37 సంవత్సరాలుగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మేమే బతికిస్తున్నాం అంటున్న కొండ మురళి దంపతులు గత ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారు... మొన్నటి ఎన్నికల్లో అన్ని స్థానాలు నీవే గెలిపిస్తే వచ్చే ఎన్నికల వరకు దమ్మింటే మీరే పార్టీ పెట్టండని సవాల్ విసిరారు.. శనివారం క్రమశిక్షణ కమిటీ ముందుకు వచ్చిన కొండా మురళి తప్పుడు ప్రచారం ఇచ్చాడని అధ్యక్షుడు మల్లు రవి కొండాను పిలిచింది వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు చేసిన ఫిర్యాదు పై వివరణ ఇవ్వాలని షోకాజ్ నోటీసు కూడా ఇచ్చారని కానీ మురళి నన్ను ఎవ్వరూ పిలవలేదని నేనే గాంధీభవనకు వచ్చి వివరణ ఇస్తున్నారని తప్పుడు ప్రచారం చేశారని ఎద్దేవా చేశారు. వరంగల్ లో అన్ని పార్టీలు మారిన చరిత్ర కలిగిన ఏకైక వ్యక్తి కుండా మురళి మాత్రమేనని జిల్లాలో కాంగ్రెస్ పార్టీనీ బ్రతికించింది నేనే అంటాడని కానీ టిడిపిలో రాజకీయ ప్రవేశం చేసి అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి ఆ తర్వాత వైఎస్ఆర్సిపికి అనంతరం బిఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి చేరిన ఘనత ఆయనదేనని అన్నారు. ఎప్పుడు జిల్లాలో ఓడిపోలేదని గత ఎన్నికల్లో వరంగల్ తో పాటు పరకాల వర్ధన్నపేట డోర్నకల్ లాంటి స్థానాల్లో కూడా నేనే గెలిపించానని ప్రగల్భాలు పలుకుతున్న కొండ దంపతులు 2018 ఎన్నికల్లో పరకాలలో ధర్మారెడ్డి పై 47 వేల పైచిలుకు ఓట్లతో చిత్తుగా ఓడిపోయారని అన్నారు. కొండ మురళి స్వయంగా 2001లో తన సొంత మండలం సంగెం లో జడ్పిటిసి గా పోటీ చేసి చిత్తుగా ఓడిపోయారని గుర్తు చేశారు. ఏ పార్టీలో ఉన్నా వారు ఆ పార్టీని తిడతారని గత కెసిఆర్ ప్రభుత్వంలో ఒక వర్గం వారిని ఇప్పుడున్న ప్రభుత్వంలో మరొక వర్గం వారిని తిడతారని అందర్నీ తిట్టడమే ఆయన నైజం అని అన్నారు. రాజకీయాల్లో కులమతాలు ఉండకూడదని పార్టీలో అన్ని కులాలను సమానంగా చూస్తామని ఇప్పుడు కొత్తగా వారు బీసీ కార్డుతో వేరే కులాన్ని కించపరిచి పార్టీలో గందరగోళానికి తెర లేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొండా దంపతులపై క్రమశిక్షణ కమిటీ పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వారిపై తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.





కొడుకా దామోదరా..

## కడసారి చూపైన సూడరా...!!

**అవ్వను వదిలి అడవి బాట పట్టెను..**

**కూలే విధంగా ఇల్లుండె.. కనికరించేవాల్లు కరువాయె..**

**బతుకవ్వ బతుకు కష్టమైనది..**

**పోలీసు పెద్దసారొచ్చి బువ్వకు కావల్సినవి ఇచ్చెను..**

**ఆ సారు కడుపు సల్లగా ఉండాలని బతుకవ్వ దీవించె..**

**తాడ్వాయి ప్రభాతవార్త జూలై 29**

కొడుకా దామోదరా అవ్వను సూసెందుకు ఒకసారైన రమ్మని, తల్లి బతుకవ్వ బోరున విలపించసాగెను, కూలెవిధంగా గుడిసె ఉంది, చావుబతుకుల్లో నేను ఉంటిని, కనిపెంచిన కొడుకు నన్నువదిలి అడవిబాట పట్టెను, బువ్వపెట్టె వాల్లె లేకపాయె, కాల్వపెల్లి సందర్శించిన విలేకర్లకు బడె దామోదర్ అలియాస్ చనవత తల్లి బతుకవ్వ కన్నీటిపర్యంత మైంది. కండ్లుకనిపించవు, మంచం పట్టిన నేనె ఇగనొ, ఇప్పుడొ కన్నుమూసె విదంగా ఉన్నాను. కాటికి దగ్గరైన కన్నపేగును చూసెందుకు నోచుకోలెదని తెలిపింది. దామోదరా అడవిని వదిలి ఇంటికి రా అని తల్లి బతుకవ్వ పిలిసింది. పెంచిపెద్దసేస్తె, న్నువది అన్నల వెంబటి అడవిలోకి పోయి 38 ఏండ్లకావస్తుంది. కన్నుమూసెలోగ, ఒకసారైన నాదగ్గరకు రా నాయనా కంటీసూపులేదు మంచంపట్టిన నాకు బువ్వపెట్టే వాళ్లలేక పస్తులు ఉంటాను. ..పోలీసు పెద్భసారొచ్చితింటా నకి ఇచ్చిపాయె.. పోలీసు పెద్దసారొచ్చి తినుబండారాలు బువ్వకు ఇచ్చెను, ఆసారు కడుపు సల్లంగా ఉండాలని బతుకవ్వ దీవించెను, ములుగుజిల్లా ఎస్పి శబరీష్ తనబలగాలతో కాల్వపెల్లిని సందర్శించెను బడెదామోదర్ తల్లి బతుకవ్వ తిండిలేక ఆకలితొ అలమటిస్తున్న విషయం తెల్సుకుని ఆమెను పరమార్సించెను ఆతల్లిని అక్కున చేర్చుకుని కావలసిన పండ్లు, ఫలాలు వంటసామాగ్రిని ఇచ్చెను, అన్నంవండి పెట్టెందుకు ఆగ్రామంలొ ఒకరికి చెప్పారు. కడుపునిండా తిని ఆరోగ్యంగా ఉండాలని ముసలామెకు శ్రీ చెప్పెను, మంచం పట్టావు అడవిలొ ఉన్ననీకొడుకును ఇంటికి రమ్మని చెప్పని కోరెను. అడవిలొ ఉండిసాదించేది ఏమి లేదు ప్రాణాలు పోతాయి. ఇంటికివస్తె కన్నతల్లిని కనులారా చూసుకోవచ్చును అనితెలిపెను. నీకొడుకును కడసారిసూపైన చూసెం దుకు రమ్మని సూచించెను.. లొంగిపోతె ప్రభుత్వం ఆదు కుంటుంది. అజ్ఞాతంలొ ఉన్న నక్సల్స్ జనజీవనంలొ కలిస్తె ప్రభుత్వ సాయాన్ని పోలీసులు అందిస్తారు. ఇంకావాల్లకు ఇల్లు పొలం ఇప్పిస్తారు. ఆపోరాట మెందొ గ్రామంలొ ఉండి ప్రజల మద్యన ప్రజల సాయంతొ పోరాడిసాదించాలని తెలిపారు, అడవుల్లొ ఉన్నవాళ్లు తుపాకుల తూటాలకు బలవుతున్నారు అనవసరంగా ప్రాణాలు పోగొట్టుకోవద్దని సూచించారు. లొంగిపోయి అవ్వకు అండగా ఉంటె కన్నతల్లి రుణంతీర్చుకోవాలని హితవుపలికారు, అన్నలకు పెద్దన్నగా మావొయిస్టు పార్టికి రాష్టకార్యదర్సిగా దామోదర్ పనిచేస్తున్నారు పి ఎల్ జి ఏ ఆర్మీకి చీఫ్ గా కూడ ఉన్నాడని తెలిపెను. పోరుబాటకు పోయినోళ్లు అజ్ఞాతంలోనె తుపాకుల తూటాలకు రకరకాల వ్యాదులు సోకిదిక్కు, మొక్కులేని విదంగా మృతిచెందుతున్నారు. అడవిలొ ఉండిసాదించేది ఏమిలేదు కన్నవాల్లకు ఘోరం కావడం తప్ప అన్నారు.. పోరుబాట విడిసి.. ఊరుబాటకు రావాల.. పోరుబాటవిడిసి ఊరుకురావలెను అని పోలీసులు పిలుపునిచ్చారు జిల్లా ఎస్పి శబరీష్ మాట్లాడుతు అడవిలొ ఉండిసాదించేది ఏమిలేదని సూచించారు కనిపెంచిన తల్లిదండ్రులను వదిలేసి అడవులు పట్టుకుని తిరగడం ఎందుకు? అనవసరంగా జీవితాలను ఆగంచేసుకోవడమన్నారు. కన్నవాల్లను అనాదలుగా వలేసెను ముసలితనంలొ కన్నార చూసుకోకుండా ఈబాధలు వాల్లకెందుకని అన్నారు. ముసలితనం దాపురించి రకరకల వ్యాదులు సోకి లేవలేకుండా ఉన్నారు. కడుపునిండా తిండిలేక ఆకలితో అలమటిస్తూ, కంటినిండా నిద్రపోక ఇబ్బందులు పడుతున్న బడె దామెదర్ తల్లి బతుకవ్వను చూసి ఎస్పిచలించిపోయారు. ఏన్నాళ్ల నుంచొ తల్లి కొడుకు కోసం పడిగాపులు కాస్తుంది. కోడుకు రావాలని కనులారా చూసికన్నుమూయాలని ఎన్నోకళలు బతుకవ్వ కళలుకంటుందని ఎస్పి ఆవేదన వ్యక్తంచేశారు. ఎంతొమంది జనజీవన స్రవంతిలొ కలసిన వాళ్లకు ప్రభుత్వం పునరావాసం కల్పించింది. దామోదర్ కూడజన జీవనంలొ కలిస్తె ప్రభుత్వ సాయంతొ హయిగా జీవించవచ్చును. కన్నతల్లిని చనిపోకముందే సూసుకోవచ్చును అన్నారు.

## ఎలక్ట్రికల్ రంగంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందుకున్న నాల్ల వీరన్నకు అభినందనలు

**బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 29.*



మానుకోట జిల్లా కేంద్రంలో కాక చుట్టుపక్క ప్రాంతాలకు సుపరిచితుడు ఎలక్ట్రికల్ రంగ దిగ్గజం గత 30 సంవత్సరాల నుండి ఎలక్ట్రికల్ రంగంలో సుదీర్ఘ అనుభవం కలిగిన నాల్ల వీరన్నకు రైతులకు అందించిన నాణ్యమైన సేవలకు గుర్తింపు గాను తెలంగాణ రాష్ట్రంలో మూడవ స్థానంలో, మానుకోట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన సందర్భంగా నాల్ల వీరన్నకు బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా బయ్యారం ఎలక్ట్రికల్ అసోసియేషన్ తరపున నాల్లా వీరన్నకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సికింద్రాబాద్ లోని సిఆర్ఐ తెలంగాణ రాష్ట్ర డీలర్ల సమావేశంలో మానుకోట జిల్లాకు చెందిన నాల్ల వీరన్న కి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు దక్కింది. ఈ అవార్డు సిఆర్ఐ పంపు జోనల్ మేనేజర్ మధుసూదన్, తెలంగాణ రీజియన్ మేనేజర్ శ్రీనివాస్, మహేందర్, రాము, సురేష్, సునీల్ తదితరులు అందించారు. తెలంగాణ రాష్ట్రంలో కెల్లా సిఆర్ఐ సేవలను రైతులకు నమ్మకమైన నాణ్యమైన వస్తువులను జిల్లా వ్యాప్తంగా అందించినందుకు గాను సేల్స్ విభాగంలో అగ్రగామిగా ఉండడంతో అవార్డు అందించినట్లు సిఆర్ఐ అధినేతలు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత నాల్ల వీరన్న మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి రైతులకు నాణ్యమైన సేవలు ఇస్తున్నామని వారి శ్రేయస్సు మా శ్రేయస్సుగా భావించి వారికి సకాలంలో అందుబాటులో సరసమైన ధరలకే మోటర్లు, ఎలక్ట్రికల్ సామాగ్రి అందించామని భవిష్యత్తులో ఇంకా విస్తృత సేవలు చేస్తామని ఈ అవార్డు దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. దీనితో అవార్డు దక్కిన అవార్డు గ్రహీతకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సిఆర్ఐ డీలర్లు ఎలక్ట్రికల్ దుకాణదారుల యాజమాన్లు తన స్నేహితులు శ్రేయోభిలాషులు ఆర్యవైశ్య ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



గుర్తు తెలియని వాహనం డికొని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన చందా తరుణ్(22) ఓ ప్రయివేట్ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్నాడు. రోజు వారిగా బైక్ పై విధులకు వెళ్లే క్రమంలో తరుణ్ ని అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద గుర్తు తెలియని టాటా ఏస్ వాహనం డికోట్టడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సిపిఎం సీనియర్ నేత లింగంపల్లి బిక్షపతి మృతి!

**30న ఎల్లంపేటలో అంత్యక్రియలు.**

**మండల కార్యదర్శి గుండగాని. మధుసూదన్**

*మరిపెడ ప్రభాతవార్త*



మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు లింగంపల్లి. బిక్షపతి అనారోగ్యంతో బాధపడుతూ! ఆదివారం మృతి చెందినట్టు మండల కార్యదర్శి గుండగాని. మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ! గత వారం రోజుల క్రితం ఆయనకు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్, హార్ట్ ప్రాబ్లం తో అనారోగ్యానికి గురై బాధపడుతూ! లింగంపల్లి. బిక్షపతి గత వారం రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమర్జెన్సీ ఐసీలో వైద్యం పొందుతున్నారు. పరిస్థితి విషమించి 29062025, ఆదివారం మధ్యాహ్నం 12 గంటల 15 నిమిషాలకు చనిపోయారని వెల్లడించారు. బిక్షపతి కీ భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. కావున వారి అంత్యక్రియలు రేపు30న సోమవారం ఉదయం 9:30 నిమిషాలకి ఎల్లంపేట గ్రామంలో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు. ఎల్లంపేటలోని వారి నివాసంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకుల సందర్శన కోసం ఉంచుతున్నట్లు తెలిపారు. బిక్షపతి మృతి సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటుగా ఉందని తెలిపారు. వారి మృతికి మండల కమిటీ పక్షాన సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి సానుభూతిని వ్యక్తం చేశారు. సోమవారం జరిగే అంత్యక్రియలో సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని, జిల్లాలోని ఉన్న పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తరలివచ్చి బిక్షపతి అంతిమయాత్రలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్యే మురళీనాయక్**

*మహబూబాబాద్ టౌన్,జూన్ 29,ప్రభాతవార్త:*



కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డ్ ఈదుల పూసపల్లి గ్రామంలో సాధారణ నిధుల నుంచి మంజూరైన రూ.5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ. వర్షాకాలంలో మట్టి రోడ్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి ఈ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను చేర్పించండి

**ఇంటర్ అడ్మిషన్ల గడువు పొడిగింపు**

*బయ్యారం,ప్రభాత వార్త,జూన్ 29.*



ఇంటర్ ఫస్టియర్ అడ్మిషన్ల గడువును జులై 31 వరకు పొడిగిస్తున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించిన నేపథ్యంలో తాజాగా పదోతరగతి సప్లిమెంటరీ ఫలితాలు విడుదలైన సందర్భంగా బయ్యారం జూనియర్ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని విద్యార్థులకు బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్ర రాజు సూచించారు. ఇక గడువు పొడిగింపు ఉండదని, ఇదే లాస్ట్ ఛాన్స్ అని ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నత ప్రమాణాలతో, ఉత్తమ ఫలితాలు సాదిస్తున్న బయ్యారం జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరాలని బయ్యారం చుట్టపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో చేసిన కృషిని ప్రజలందరూ గుర్తుంచలన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు ఈ కళాశాలలో ఉన్నారని, కళాశాలలో సౌకర్యాలు మెరుగు పర్చాలనే సంకల్పంతో ఉన్నామని, విద్యార్థుల తల్లిదండ్రుల ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ తీసుకొని, భవిషత్ కూడా కళాశాల మనుగడ సాగించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కళాశాలలో అడ్మిషన్ తీసుకున్న బాలికలకు ఉచిత వసతి, భోజన సదుపాయలు ప్రభుత్వం పిఎంఎచ్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేసింది. కాబట్టి ప్రభుత్వం కళాశాలలో అడ్మిషన్ తీసుకొని ఆర్థికంగా మీ తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా హాస్టల్ ఉచిత వసతి భోజన సదుపాయాలు ఉపయోగించుక ోవాలని ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ రాజ్యలక్ష్మి ్మ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా బోధన

*మహబూబాబాద్ బ్యూరో.ప్రభాత వార్త:*

పర్యావరణం కలుషితంలో ప్లాస్టిక్ వినియోగం ఎంత అనర్థాలు దారితీస్తుందో తెలియజెప్పుతూ ప్రభుత్వాలు ప్లాస్టిక్ నిరోధంపై సామాజిక మాధ్యమాల ద్వారా అనేక రూపాల్లో ప్రజల్లో చైతన్యం కలిగించడానికి ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే డోర్నకల్ మండలంలోని చిలుకోడు ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జి టి రమేష్ అనే భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు. రోజువారి పాఠాలతో పాటు ప్లాస్టిక్ వినియోగం వల్ల జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తున్నాడు. సాధారణ సిలబస్ కు అనుసంధానంగా పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్నారు. చెట్ల పెంపకం, నీటి వినియోగంతో పాటు నేడు ప్రపంచంలో పర్యావరణాన్ని కలుషితం చేసే మహమ్మారిగా మారిన ప్లాస్టిక్ వినియోగం గురించి కృత్యా బోధనల ద్వారా వివరిస్తూ ప్రత్యామ్నాయలను విద్యార్థులకు తెలియజేస్తున్నాడు. రోజువారీ దినచర్యలో భాగంగా ప్లాస్టిక్ ను ఏ విధంగా వినియోగిస్తున్నాము తెలియజేస్తూ వాటికి ప్రత్యామ్నాయంగా కాగితాల ద్వారా తయారు చేసి ప్లాస్టిక్ ప్రత్యామ్నాయంగా వినియోగించేలా విద్యార్థుల్లో చైతన్యం తీసుకువస్తున్నాడు. ప్లాస్టిక్ వినియోగంలో 4 ఆర్ ల సూత్రం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ వాడకంను తగ్గించడంతో పాటు, తిరిగి వినియోగించడం, పునరుత్పత్తి చేయడం ఎలా అనే విషయాలను భోదిస్తున్నాడు. అదేవిధంగా విధ్యార్థుల చేత ఎకో ఫ్రెండ్లి డస్ట్ బిన్స్ తయారు చేయించి, వాటిని ఇండ్లల్లో ఎలా వాడాలో వివరిస్తున్నాడు. విద్యార్థులలో ఆసక్తిని పెంపొందించేలా బోధన సాగిస్తున్న రమేష్‌పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తన మిత్రులద్వారా పరిచయమున్న స్వచ్ఛంద సంస్థల ద్వారా కృషి చేస్తూ ఉన్నాడు. ఇటీవల



## ప్రభుత్వ బడులను స్వయం మరణానికి గురి చేసే విధానాలను విడనాడాలి

**టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు**

**బలాష్టి రమేష్**

*మహబూబాబాద్ ప్రభాతవార్త*

ప్రభుత్వ బడులు వాటికవే మూసివేతకు చేరువయ్యేలా ప్రభుత్వం విధానాలను రూపొందిస్తున్నదని పైకి మాత్రం వాటిని ప్రోత్సాహిస్తున్నట్లు ప్రకటనలు గుప్పిస్తుందని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు. ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక రకాల గురుకుల పాఠశాలల కారణంగా ప్రభుత్వ బడుల్లో పిల్లలు తగ్గిపోతుంటే ఇంకా కొత్త పేర్లతో కొత్త పాఠశాలలను నెలకొల్పి ప్రభుత్వ బడులను పూర్తిగా మూసివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యంగ్




ఇండియా, ఇంటిగ్రేటెడ్, పబ్లిక్, ఫౌండేషన్ స్కూల్స్ పేరుతో కొత్త వాటి ఏర్పాటును మానుకొని ఉన్న పాఠశాలల బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేయాలని హితవుపలికారు. మోడల్ స్కూల్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, కెజిబివి, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, స్పోర్ట్స్ స్కూల్స్, బెస్ట్ అవైలబుల్ స్కీం వంటివన్నీ సంప్రదాయ పాఠశాలలు లేకుండా చేసేందుకు దోహదం చేస్తున్నాయని అన్నారు. ఒకవైపు ప్రైవేట్ స్కూల్స్ దాడి, మరొక వైపు సొసైటీ గురుకులాల దాడిని తట్టుకొని విద్యార్థులను నమోదు చేసుకోవడానికి ఉపాధ్యాయులు కష్ట పడుతుంటే వారి మీద బురద జల్లే పనులు ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను మంజూరు చేయడానికి పది శాతం ముడుపులు చెల్లించాల్సి వస్తుందని అవినీతి పరాకాష్టకు చేరిందని అన్నారు ప్రభుత్వం తాత్సారం చేస్తుందని మండిపడ్డారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు చుంచు శ్రీశైలం, సోమారపు ఐలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొల్లం శ్రీనివాస్, చీకటి వెంకట్రామనర్సయ్య, చీకటి ఉపేందర్, వై. సాయిబాబు, రాచకొండ ఉపేందర్, టీ. రవీందర్, జి. కిషన్, పెండ్లి రవీందర్ రెడ్డి, కొండం జనార్ధన్, కె. వెంకటేశ్వర్లు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## మృతుల కుటుంబాలకు పుట్టా మధు పరామర్శ

*మల్హర్ రావు, జూన్ 29, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందిన నల్లకుంట స్వరూప, వోల్లాల కమలమ్మ కుటుంబ సభ్యులను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదివారం



పరామర్శించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ అధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి , యూత్ అధ్యక్షుడు జాగిరి హరీష్ గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నామనేని మధుసూదన్ రావు, కోట రవి గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాల్య స్నేహితురాలికి ఆర్థిక చేయూత

*మరిపెడ ప్రభాతవార్త*

మండలంలోని ఎల్లంపేట గ్రామమ్లో ఆదివారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 199697 పదవ తరగతి చదువుకున్న బి.ఉపేంద్ర అనారోగ్యం బారిన పడింది. ఈ క్రమంలో భర్తతో విభేదాలతో తన తల్లి దండ్రుల స్వగ్రామమైన ఉగ్గంపల్లిలో తన కుమారుడితో కలిసి ఉంటుంది. ఇటీవల అనారోగ్య బారిన పడి 5 లక్షల వరకు ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది.ఇది గమనించిన చిన్ననాటి బాల్య మిత్రులు పరామర్శించి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిం చడం జరిగింది. జెట్టి. మురళి, జి.వెంకన్న, ఐ.నవీన్ ఎం.సుధాకర్, ఎన్.కృష్ణ, బి. శ్రీనివాస్, రాజ్యలక్ష్మి ృ, తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల కోసమే శంకుస్థాపన హడావిడి

**ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా శంఖుస్థాపన చేయడమా**

**17నెలలకు పైసలు కట్టి గొప్పలు చెప్పుకుంటుండ్లు**

**మంత్రి స్థాయి మరిచి మాట్లాడటం విడ్డూరమే**

**మోసం చేయడం ఎమ్మెల్యేకు వెన్నతో పెట్టిన విద్య**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫైర్**

*మల్హర్ రావు, జూన్ 29, ప్రభాతవార్త*



ఖమ్మంపల్లి నుంచి భూపాలపల్లి వయా తాడిచర్ల మీదుగా నిర్మించే రహదారికి కిషన్ రావుపల్లి వద్ద రోడ్డు నిర్మాణానికి ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా మంత్రి రోడ్డు పనులకు శంఖు స్థాపన చేయడం విడ్డూరంగా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. మంథని ఎమ్మెల్యేలో మార్పు వస్తుందని అనేక విషయాలను ఈ సమాజం, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఓట్లు వేసి ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మూడు సార్లు మంత్రిగా అవకాశం కల్పించిన ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. 2023వ సంవత్సరం 09వ నెలలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్టేజ్1 క్లియరెన్స్‌కు ఆర్డర్ కాపీ తీసుకువస్తే 10వ నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిందన్నారు. ఈ క్రమంలో తాము ఫారెస్ట్‌కు చెల్లించాల్సిన రూ.4.70కోట్లు చెల్లించలేకపోయామన్నారు. అటు తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలోమంత్రిగా ఉండి ఆ డబ్బులు చెల్లింపుకు 17నెలలు ఆలస్యం చేశాడని అన్నారు. ఫారెస్ట్‌కు డబ్బులు చెల్లించినప్పటికి ఈరోజు వరకు ఫారెస్ట్ క్లియరెన్స్ రాలేదన్నారు. ఫారెస్ట్ క్లియరెన్స్ రాకున్నా ఇక్కడ పనులు ప్రారంభం చేస్తున్నట్లుగా శంఖుస్థాపన చేసి ప్రజలను మరోసారి మోసం చేశారని ఆయన అన్నారు. ఈ రహదారి నిర్మాణం చేస్తే 23కిలోమీటర్ల దూరబారం తగ్గుతుందని మంథనిఎమ్మెల్యే చెప్తున్నారని, మరి 17నెలలు ఆలస్యం చేసి ఈ భారం ఎవరిపై వేయాలే..ఇందుకు ఎవరు బాధ్యులుగా శిక్షభరించాలో మంథని ఎమ్మెల్యే జవాబు చెప్పాలన్నారు. ఆనాడు రూ.30కోట్లు మంజూరీ చేయించి పనులు పూర్తి చేశామని, కానీ కేవలం ఏడు కిలోమీటర్లు మాత్రమే ఫారెస్ట్ అనుమతి లేక ఆగిపోయిందన్నారు. ఆ ఏడు కిలోమీటర్ల పనులు పూర్తి చేసేందుకు మంత్రిగా 17నెలల కాలం వృధా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు. కొత్తగా అభివృద్ధి పనులు కాకున్నా, ఓ జీఓ తీసుకురాకున్నా ఆగిపోయిన పనులకు శంఖుస్థాపన చేయడం మంథని ఎమ్మెల్యేకే చెల్లుబాటు అవుతుందన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతోనే గొప్పగా పనులు చేస్తున్నామని చెప్పుకోవడానికే ఈ శంఖుస్థాపన చేశారని, స్థానిక నాయకులకు చిత్తశుద్ధి ఉంటే నాగులమ్మ గుడి నుంచి తాడిచర్ల వరకు శిథిలమైన రోడ్డును వేయించేలా మంత్రిపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. అలాగే అందుగులపల్లి వద్ద ఆగిపోయిన రహదారి పనులను పూర్తి చేయించాలన్నారు. ఈనాడు తాడిచర్లను డేంజర్ జోన్ అంటూ మాట్లాడు తున్నాడని, మంత్రిగా డేంజర్ జోన్ క్లియర్ చేయించే సత్తా మంత్రికి లేదా అని ప్రశ్నించారు. ఓ వైపు ముఖ్యమంత్రి, మరో వైపు ఉప ముఖ్యమంత్రితో నిత్యం తిరిగే మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల సమస్యలపై ఎందుకు పట్టించు కోవడం లేదన్నారు. కేవలం ఈ ప్రాంత ప్రజల ఓట్లకే ఆ కుటుంబం అలవాటు పడిందని, ఎన్నికలు, ఓట్లు వస్తేనే ప్రజలు, పథకాలు, అభివృద్ధి పనులు గుర్తుకు వస్తాయని ఆయన ఎద్దేవా చేశారు. రెండు రోజుల క్రితం మండలంలో జరిగిన ఓ కార్యక్రమంలో కొయ్యూర్‌లో ట్రాన్స్‌పార్మర్ రిపేర్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పడం విడ్డూరంగా ఉందని, ఒక మంత్రి స్థాయిలో ఉండి ట్రాన్స్‌పార్మర్ సెంటర్ తీసుకురావడమేంటని ప్రశ్నించారు. మంత్రిగా ఓ ఐటీ కంపెనీనో, ఓ ఇండస్ట్రీనో తీసుకురావాలే కానీ ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కేంద్రం ఏర్పాటు చేస్తామనడం మంత్రి అవివేకానికి నిదర్శ మనమన్నారు. ఇప్పటికైనా మల్హర్ మండల ప్రజలు చైతన్యవంతులై మంథని ఎమ్మెల్యే మాటలకు మోసపోకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మండల నాయకులు కోట రవి గౌడ్, తాజోద్దీన్, వాలా యాదగిరి రావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్ మండల సోషల్ మీడియా ఇంచార్జి అక్కినవేని సుమన్, మాజీ ప్రజా ప్రతినిధులు రాజేశ్వర్ రావు, సుంకరి సత్య నారాయణ, నాగేశ్వర్ రావు, శ్రీశైలం,సురేష్, వివిధ గ్రామాల ఆద్యక్షులు అన్నమనేనీ మధు సుధన్ రావు, నారా రమేష్, వెంకట్ రాజు, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కార్మికుల మృతికి సంతాపం తెలిపిన ఐఎన్‌టీయూసీ

*రుద్రంపూర్, జూన్ 29 - ప్రభాతవార్త:*

రుద్రంపూర్ గ్రామ నివాసి నిమ్మల రాంచందర్ గత కొన్ని నెలల క్రితం రోడ్ ఆక్సిడెంట్ కు గురై కోమాలోకి వెళ్లడం జరిగినది. హైదరాబాద్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుంటూ తుది శ్వాస విడవడం జరిగినది. రాంచందర్ పాల్వంచ లోని పాండురంగాపురం లో వున్న రాంచందర్ కూతురు ఇంటికి రాంచందర్ మృత దేహాన్ని ఉంచడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, వారి మిత్ర బృందం తో రాంచందర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. రామవరం పంజాబ్ గడ్డ నివాసి జె వి ర్ ఓసీ లో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న రవీందర్ అనారోగ్య కారణాలతో చనిపోవడం జరిగినది. పంజాబ్ గడ్డ లోని వారి నివాసానికి వెళ్లి రవీందర్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగినది. ఆయన వెంట ఎస్ కె గౌస్,చిలక రాజయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య,సీతారామ రాజు, నాగేశ్వరావు, రాజేశ్వర్ రావు, కీర్తి కుమార్, నక్కడపు విజయ్, మోతుకు రాజేశ్వర్ రావు,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## మాకు న్యాయం చేయండి

**- కలెక్టర్‌ను కలిసిన మేడి సోమశేఖర్ తల్లిదండ్రులు**

*కొత్తగూడెం, జూన్ 29 - ప్రభాతవార్త:*

గత నెల ఈతకు వెళ్లి కరెంటు షాక్ తగిలి చనిపోయిన మేడి.సోమశేఖర్ తల్లిదండ్రులు అయినా మేడి హరి, తల్లి మేడి ప్రశాంతిలు తమకు న్యాయం చేయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు మొర పెట్టుకోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే... గత నెల మే 29 కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలంలోని అశోక్ నగర్ వద్ద గల ముర్రేడు వాగులో గత నెల మే 19 వ తారీఖున ఈతకు వెళ్లిన కుర్రాలలో తమ కుమారుడు మేడి సోమశేఖర్ అదే వాగులో నిబంధ్ నలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చడం వలన విద్యుత్ మోటార్ల షార్ట్ సర్క్యూట్ వలన కరెంట్ షాక్ తగిలి నా కుమారుడు మరణించినాడు. అని న్యూ గొల్లగూడెం, తలక్ష్మీదేవిపల్లి మండలం నివాసి అయిన మేడి.సోమశేఖర్ తండ్రి అయిన మేడి. హరి తెలియజేసినాడు. కానీ లక్ష్మీదేవిపల్లి పోలీస్ వారు సరియైన విచారణ జరపకుండా కుమారునికి ఈత వచ్చినప్పటికీ ఈత రాక నీళ్లు మింగి చనిపోయాడని ధ్రువీకరించి తమకు అన్యాయం చేశారని ఎవరైతే వాగులో విద్యుత్ మోటార్లు అమర్చారు వారిపై కేసు నమోదు చేయకుండా వదిలేశారని కావున కేసు రి ఎంక్వయిరీ జరిపి తమ కుమారుడి మరణానికి కారణమైన వాగులో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ మోటార్లు అమర్చినటువంటి వారు ఎవరైతే ఉన్నారో వారిపై హత్యా నేరం కేసు నమోదు చేయాలని, కేసు సరియైన దర్యాప్తు చేయకుండా నిర్లక్ష్యం వహించినటువంటి పోలీస్ వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విన్నవించడం జరిగింది.

# బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డిమాండ్

*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 29*

: ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు వెంటనే ప్రకటించాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజు హనుమకొండ టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సోమశేఖర్ ప్రసంగిస్తూ రిటైర్మెంట్ల వలన అనేక పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఏర్పడిందని వెంటనే వాటిని భర్తీ చేయుటకు ఉపాధ్యాయులకు బదిలీలు ,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు .అలాగే , ఉపాధ్యాయ ఉద్యోగుల పెండింగ్లో ఉన్న కరువు బత్యాలను వెంటనే ప్రకటించాలని , పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని అన్నారు. సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పదివేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని ,కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు వెంటనే మినిమం టైం స్కేల్ అమలు




చేయాలని, గురుకుల ఉపాధ్యాయుల పని వేళలు మార్చాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 క్రింద వేతనాలు చెల్లించాలని కోరారు. విద్యార్థులకు సరిపోను పాఠ్య పుస్తకాలు, యూనిఫార్మ్లు వెంటనే సరఫరా చేయాలని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రాజా రామ్, జ్యోతి ,జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ కన్వీనర్ మరియు సభ్యులు మోడల్ స్కూల్ బాధ్యులు అశోక్, పద్మలత మరియు వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు




## కేయుసి రోడ్డు డబ్బాల సెంటర్లో నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

*జూన్ 29, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



: కెయుసి రోడ్డు డబ్బాల దగ్గర కిరాణా షాపులో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిల్వ ఉంచి అమ్ముతున్న బింగి రాజేశ్వర్ ను హన్మకొండ పోలీసు వాళ్ళు రైడ్ చేసి సుమారు 33 వేల విలువగల నిషేధిత పొగాకు ఉత్పత్తులను పట్టుకోవడం జరిగింది అని సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు ఎవరు అమ్మిన నిలువ ఉంచిన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పచ్చ శివకుమార్ తెలిపారు. ఇట్టి పొగాకు ఉత్పత్తులను పట్టుకున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది రాజు, తిరువర్ధన్ లను సి ఐ అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై పరశురాం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెంగల సురేష్ గౌడ్ కు అండగా ఉంటాం

*ప్రభాతవార్త సుబేదారి*

:వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామం లో తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన చెంగల సురేష్ గౌడ్ సంతాపసభ ఆయన స్వగృహంలో ఆదివారం జరిగింది. ఈసంతాప సభకు గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్,పులి మోహన్ గౌడ్, న్యాయవాది విక్రమ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు చెంగల శ్రీనివాస్ గౌడ్ హాజరు తదితరులు హాజరు కావడం జరిగింది. మొదట సురేష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు మాట్లాడుతూ సురేష్ గౌడ్ ఒక క్రమ శిక్షణ గల కార్యకర్తగా అంచలంచలుగా ఎదగడం జరిగిందన్నారు. అదే విదంగా గీత వృత్తిని నిర్వహిస్తూ గౌడ సంఘాలలో అంచె లంచెలుగా ఎదగడం జరిగిందన్నారు. గౌడ అభివృద్ధికి సురేష్ గౌడ్ ఎనలేని సేవలు అందించడం జరిగిందన్నారు. చిన్న వయసులో పలువురి మన్ననలు పొందిన సురేష్ గౌడ్ మరణం తీరని లోటని, సురేష్ గౌడ్ కు ప్రభుత్వం దహన ఖర్చులు నిమిత్తం ఇచ్చే 25 వేలు, 10 లక్షలు ఎక్స్ గ్రేషియా కుటుంబానికి



వెంటనే మంజూరు చేసి ఆదుకోవాలని,గీత కార్మికుల మరణాలు ఆపాలంటే సేఫ్టీ మోకులు 33 జిల్లాలకు చెందిన గీత కార్మికులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు.పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే లు డా.టీ. రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్,రాష్ట్ర నాయకులు రావు పద్మ,హన్మకొండ జిల్లా అధ్యక్షులు కోలన్ సంతోష్ రెడ్డి, బీజేపీ నాయకురాలు మంజులా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

*జూన్ 29. ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:30 06 2025 సోమవారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనువ ఎకొండ డిపో పరిధిలోని మండలాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనువ ఎకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తండ బాట

*రాయపర్తి ప్రభాత వార్త జూన్ 29*



తండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ!!! వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండా గ్రామంలోతండా బాట కార్యక్రమం లో భాగంగా గడప గడప కు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు పలు బాధిత కుటుంబలు అయిన 1) బానోత్ దేశ్య 2) బానోత్ మంజుల 3) బానోత్ స్వాల్లీ,4) గుగులోత్ ద్వాలి 5) గుగులోత్ పిక్లీ 6) బానోత్ లఖ్య 7) మునవత్ భాస్కర్ 8) మునవత్ సోని 9) మునవత్ లలిత 10) మునవత్ కవిత 11) మునవత్ పూరి 12) గుగులోత్ కేవ్లా 13) మునవత్ బీకు కుటుంబ సభ్యులను పరామర్శించి, ళీళీళీ ఫౌండేషన్ఖి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన. ళీళీళీ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి గారుఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, ళీళీళీ ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ముఖ్య నాయకులు ..బద్దం వేణుగోపాల్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్ రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు భాషబోయిన సుధాకర్, కంది ప్రభాకర్, కుందూరు యాదగిరి రెడ్డి, కృష్ణ రావు, పెరటి యాదవ రెడ్డి, ఎండీ యూసఫ్, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, చందు లక్ష్మన్ ఐత జంపి, పిరని రాజు,స్థానిక నాయకులు అయిన మాజీ ఎంపీటీసీ మునవత్ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ నారాయణ, హలవత్ రమేష్ మాజీ సర్పంచ్ మూడు రవీందర్ పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాల గోడౌన్ను సందర్శించిన డైరెక్టర్ సిహెచ్ రమణ కుమార్



*ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ జూన్ 29*

:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠ్య పుస్తకాల పంపిణీని పర్యవేక్షి ంచడానికి మరియు క్రమబద్ధీకరించడానికి పాఠ్యపుస్తకాల డైరెక్టర్ సిహెచ్ రమణ కుమార్, హనుమకొండ పాఠ్య పుస్తకాల గోడౌన్ను సందర్శించారు.ఈ సందర్భంగా, జిల్లా అంతటా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సకాలంలో అందేలా నిల్వ సౌకర్యాలు, జాబితా నిర్వహణ మరియు పంపిణీ ప్రక్రియలను ఆయన సమీక్షి ంచారని శ్రీమతి వి పద్మావతి మేనేజర్, టెక్స్ట్ బుక్స్ హనుమకొండ ఓ ప్రకటనలో తెలిపారు.

## మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి 14.7 కోట్లతో గోదాములకు భూమి పూజ

*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 29*

రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచార !! ప్రజాసంబంధిత శాఖ మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంఛార్జ్ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి పర్యటన వివరాలుతేదీ: 30062025 ( సోమవారం)సాయంత్రం : 4:00 గంటలకురాయపర్తిలో రూ.14.17 కోట్లతో నిర్మించనున్న 20 వేల మెగా టన్నుల సామర్థం గల గోదాముకు భూమిపూజ.సాయంత్రం : 4:30 గంటలకురాయపర్తి రైతు వేదిక పక్కన స్థలంలో సభ.సాయంత్రం : 6:00 గంటలకు.పాలకుర్తిలో రూ.17.50 కోట్లతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపకావున ఈ కార్యక్రమానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు రైతులు, మహిళలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా మనవి.

## మళ్లీ దగా పడ్డ కలం

*ప్రభాతవార్త సుబేదారి:*

శనివారం రోజు ఉదయం ప్రభుత్వం విడుదల చేసిన జీవో ప్రకారం జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు మళ్ళీ మూడు నెలలకు పొడిగిస్తూ జీవో జారీ చేశారు దీనివల్ల గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల యొక్క జీవితాల్లో వెలుగు నింపే ఉద్దేశం ఏ ప్రభుత్వానికి లేనట్టుగా స్పష్టత అవుతుంది అక్రిడేషన్ల పొడగింటి పేరుతో జాప్యం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారు నూతన ప్రభుత్వం ఏర్పడితే జర్నలిస్టు యొక్క జీవితాల్లో వెలుగులు నిండుతాయని ఆశించిన జర్నలిస్టుల యొక్క ఆశలు అడియాశలుగా పడిగాపులుగా మారుతున్నాయి జర్నలిజం చేసిన విద్యార్థులు జర్నలిజంపై మక్కువ పెంచుకొని అడుగులు వేసే దిశలో సాగుతున్న వారికి అక్డేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం కొత్త అక్డేషన్ కార్డులను జారీ చేసి జర్నలిస్టుల యొక్క జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన జర్నలిస్టులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

# ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కి మద్దతుగా నిలవండి

అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తాము

ములుగు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతాము

ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులువంగ.రవియాదవ్



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రివర్యులు దనసరి. అనసూయ( సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల.అశోక్ గారి సూచనలమేరకు ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం కాగా వంగ.రవి యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉచిత బస్సు,500 గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ, రైతు భరోసా,పేద ప్రజలకు అందుబాటులో భూ భారతి చట్టం,200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి అనేక పథకాలను అమలుచేసింది.కావున ఈ మన ప్రజా ప్రభుత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలు(వార్డు మెంబర్ నుంచి జిల్లా చైర్ పర్సన్ వరకు)స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి,అండగా నిలబడి గెలిపించాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్ గారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యాసం రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుబుద్దీన్, ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకీల్, ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి లావుడియా రమేష్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, బీసీ సెల్ జిల్లా నాయకులు ఒజ్జల కుమార్, పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ చారి, మైనార్టీ సెల్ పట్టణ నాయకులు సలీం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తకొండ రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి.

నేడు జిల్లా కేంద్రంలో జరిగేఉద్యమకారుల శాంతియుత దీక్షలను జయప్రదం చేయాలి.

తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం

ఉమ్మడి జిల్లా కో కన్వీనర్. కందిగట్ల జయ



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ,నేడు జిల్లా కేంద్రాల్లో ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతియుత దీక్షల ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఉద్యమ కారుల మహిళా విభాగం మండలం సమావేశం మండల అధ్యక్షురాలు యాస కళమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల మహిళా విభాగం ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ కందిగట్ల జయ హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు ఎన్నో వ్యయ ప్రయాసలు, కష్టనష్టములకు ఓర్చుకొని చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రము సాధించుకున్నామని అన్నారు. ఎందరో ఉద్యమ కారులు ఆర్థికంగా ఆరోగ్యంగా కుటుంబ పరంగా నష్టపోవారు ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రభుత్వము కూడా వీరిని ఆదుకోలేదని పేర్కొన్నారు.రోజుల తరబడి నెలల తరబడి సంవత్స రాల తరబడి ఉద్యమంలో వెనుకడుగు వేయకుండా రాష్ట్రాన్ని సాధించే వరకు పోరాడి సాధించుకుందామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానుఫెస్ట్ లో పెట్టిన ప్రకారము ప్రతి ఉద్యమకారులకి నెలకు 25 వేల రూపాయల పెన్షన్ మరియు 250 గజాల ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం హెల్త్ కార్డులు మంజూరి చేస్తామన్నారు. పైన పేర్కొన్న హామీలను విడతల వారీగా అమలు పరచాలని రాష్ట్ర ఉద్యమకారుల సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కోరడమైనది. ఉద్యమకారుల హామీలను అమలు పరచాలని 30 వ తారీకు జరగబోయే శాంతియుత దీక్ష కు మద్దతుగా అందరూ ఉద్యమకారులు ములుగు జిల్లా కేంద్రంలో హాజరు కాగలరని దీక్షలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశమునకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి సంధ్య, ఉద్యమకారుల రాష్ట్ర మహిళా విభాగం కోకన్వీనర్ యాస పూలమ్మ , జిల్లా అధ్యక్షురాలు బత్తుల రాణి మరియు మండల ఉపాధ్యక్షురాలు యానాల ఉపేంద్ర, కార్యదర్శి సామ సమ్మక్క, కోశాధికారి సామ సరోజిని పిట్టల గీత రేగుల మల్లమ్మ పిట్టల భాగ్యలక్ష్మి నిమ్మల సుహాసిని దేవరపల్లి శకుంతల కొండి సుజాత తుక్కాని సుగుణ మరియు తెలంగాణ ఉద్యమ కారుల సీనియర్ నాయకులు పెండెం హేమాద్రి, కొండి రమేష్ హాజరైనారు.

# నేటి ఉద్యమకారుల దీక్షను జయప్రదం చేయండి

టి యు ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చంటి.భద్రయ్య.



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణా ఉద్యమకారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతి యుత నిరాహారదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమాన్ని జిల్లాలోని పది మండలాలకు చెందిన ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉద్యమకారుల కోసం మ్యానిఫెస్టోలో పేర్కొన్న హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఉద్యమ కారుడికి ఎలాంటి షరతులు లేకుండా 250 గజాల ఇంటి అడుగు స్థలం, గుర్తింపు కార్డు, 25000 పెన్షన్ స్కీమ్, ప్రత్యేక కార్పొరేషన్, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన కోరారు. .ప్రభుత్వ మెడలు వంచైన సరే హామీలను నెరవేర్చుకునే వరకు ఉద్యమ కారుల పోరాటం ఆగదని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టిన పోలీసులు

జాతీయ రహదారి పక్కన ముళ్లపొదల తొలగింపు

**ఏటూరు నాగారంజూన్ 29 ప్రభాత వార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ కు ఏటూరు నాగారం పోలీసు లు చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జాతీయ రహదారి కి ఇరువైపులా ఉన్నటువంటి ముల్లపొదలను జెసిబి సహాయం తో ఆదివారం తొలగించారు రోడ్డు ప్రమాదాల నివారణ నేపథ్యం లో, వాహన దారుల భద్రత కోసం,.ఎస్ఐ ఎస్. రాజకుమార్ నేతృత్వంలో పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, ఏటూరు నాగారం నుండి ముళ్లకట్ట బ్రిడ్జి వరకు జాతీయ రహదారి పక్కన పెరిగి ఉన్న ముళ్లపొదలను జెసిబి సహాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజకుమార్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులకు వీక్షణానికి అంతరాయం కలిగించే విధంగా ముళ్లపొదలు పెరిగి ఉన్నాయని ఇవి రాత్రి వేళల్లో ప్రయాణించే వాహన దారులకు ప్రమాదకరంగా మారుతున్నాయని, గతంలో కొన్ని ప్రమాదాలు జరిగినందున సమస్యను గుర్తించి వెంటనే చర్యలు ప్రారంభించాం అని తెలిపారు. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాల్సి న అవసరం ఎంతో ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాబాజీ, కానిస్టేబుళ్లు సుధాకర్, గోపి, విక్రమ్ లు పాల్గొన్నారు.





## ములుగు వార్త

# పోలీసులకు చిక్కిన గంజాయి విక్రయ ముఠా..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త.



వెంకటాపురం మండలంలోని బీసీ మల్లిగూడెం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గంజాయితో పట్టుబడిన ఘటన ఏజెన్సీ ప్రాంతంలో చర్చంశనీయమైంది. శనివారం సాయంత్రం వెంకటాపురం మండల పరిధిలోని బీసీ మల్లిగూడెం పరిసరాలలో గంజాయి తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఆ ప్రాంతంలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనపడగా వారిని పట్టుకుని విచారించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...సాధనపల్లి మోళి(26), సంఖ్య. ప్రశాంత్ కుమార్(25), గుండమల్ల రోహిత్(24),చిడం శివరాం ప్రసాద్(21), వీరు నలుగురు కూడా వెంకటాపురం మండల వాసులని తెలిపారు.వీరితో పాటు ఉన్న అయిదవ వ్యక్తి క్నుర్స.నీలమణికంట(24) అనే వ్యక్తి పారిపోవడం జరిగిందనీ ఇతను కూడా వెంకటాపురం మండలం నివాసి అని తెలిపారు.పట్టుబడిన నిందితుల నుండి1.186 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని, ఈ గంజాయి విలువ సుమారు 59,300/ రూపాయల వరకు ఉంటుందని,ఈ గంజాయిని చత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో కొనుగోలు చేసి ఇక్కడికి తరలించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నట్లుగా విచారణలో తేలింది.ఈ నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందనీ తెలిపారు. గంజాయి,ఇతర మాదక ద్రవ్యాలు అమ్మినా, కొన్నా,కల్గిఉన్నా లేదా సేవించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ బండారి.కుమార్ హెచ్చరించారు.అదే విధంగా ఇటువంటి కార్యకలాపాలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తీసుకోబడతాయని వెంకటాపురం మండల ప్రజలందరికీ సీఐ బండారి.కుమార్ తెలిపారు.

# విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

(ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప)):



[illegible] విద్యుదాఘాతంతో మండలంలోని మల్లయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువ గల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిసిపెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా కన్నీరుమున్నీరైయ్యాడు. ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన వేడుకున్నాడు.

# ఇందిరమ్మ ఇల్లు కొరకు కలెక్టర్ కి వినతి పత్రం

గత వానకాలంలో వాగు వరద ముంపులో కొట్టుకపోయిన మాకు న్యాయం చేయాలి.



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త** : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ స్తుడు బండ మొగిలి తండ్రి సారయ్య గత వాన కాలంలో వచ్చిన వరద వల్ల మా ఇల్లు కొట్టుకపోయి మా అమ్మా, నాన్న, నానమ్మ వరదప్రవాహంలో చిక్కుకొని చనిపోయారు. ఉండడానికి ఇల్లు లేదు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఇందిరమ్మ పథకం కింద అర్హుడైన మాకు ఇవ్వకుండా వేరే వాళ్ళకి కేటాయించడంతో నాకు అన్యాయం జరుగుతుందని కలెక్టర్ కి ఇందిరమ్మ ఇల్లు కొరకు వినతి పత్రం మాకు తగిన న్యాయం చేయాలని కోరారు. కాగా వరదలు కొట్టుకుపోయిన మృతుల కుమారుల్లో ఒకరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరైనట్టుగా తెలిసింది.

## ఆరెగూడెం పాలకేంద్రం చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మ

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామం లోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా కొలను యాదమ్మ, సాపిడి సత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్పర్సన్ గా నాగలగాని అండమ్మను ఎన్ను కున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్పర్సన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, పాడి రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ రాచమల్ల జానయ్య, నాయకులు నాగంపల్లి కిషోర్, సప్పిడి నర్సి రెడ్డి, మురాల శేఖర్, సాపిడి యాదగిరి, రాచమల్ల తిరుమలయ్య, కొలను సత్తిరెడ్డి ఆరూరి నరసింహ, మోటే పవన్, ధరణి, శ్రీనివాస్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లవెల్లంల పాలకేంద్రం చైర్మన్ గా బత్తుల ప్రవీణ్

*చిట్యాల రూరల్, జూన్ 29, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘానికి ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఆయా స్థానాలకు డైరెక్టర్లుగా నకిరేకంటి చిన్న అంజయ్య, జనగాం అంజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో డైరెక్టర్లు అందరూ కలిసి నూతన చైర్మన్ గా బత్తుల ప్రవీణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లను గ్రామస్తులు, నాయకులు, రైతులు శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

**టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్**



**కట్టంగూర్, జూన్ 29, ప్రభాతవార్త** యువత క్రీడలపై దృష్టి సారించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని దుగినవెల్లిలోని ఎస్సీ కాలనీలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటలాడాలి. ఈ సందర్భంగా ప్రసన్న రాజ్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి విషయాలపై దృష్టి సారించాలని, క్రీడల్లో మంచి ప్రావీణ్యం సాధించి మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మత్తుపానీయాలకు వ్యతిరేకంగా యువత ఉద్యమించాలన్నారు. యువత తమ బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడి క్రీడల ద్వారా తమ బ్రతుకు మార్గాన్ని మార్చుకొని జీవితంలో ఉన్నతవంతులుగా స్థిరపడాలని ఆకాంక్షించారు. యువతకు అన్ని విధాలుగా తాను అండగా ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, పిఏసియస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేతేపల్లి మండల కేంద్రంలో నేతివిద్యాసాగర్ జన్మదిన వేడుకలు

**పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 29** కేతేపల్లి మండల కేంద్రంలో మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ



కార్యక్రమంలో పాల్గొన్న వారు కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బీరంజాన్ రెడ్డి,మట్టి సల్మాన్, జటంగి వెంకట నరసయ్య మహేందర్ రెడ్డి, జోగి రెడ్డి, యాదవ్, పరుశయ్య, ఆవుల నిర్మల వెంకటేశ్వర్లు, మంగమ్మ, వీరాచారి ముత్తయ్య,రవి, ఇతర కాంగ్రెస్ యూత్ నాయకులు, అందరూ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మెన్ నేతి విద్యా సాగర్ పుట్టినరోజు వేడుకలు

**పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్!!**



**ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 29** తెలంగాణ తొలి శాసనమండలి మాజీ చైర్మన్ నేటి విద్యాసాగర్ జన్మదిన సందర్భంగా వారి స్వగృహంలో కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి, గార్లపాటి రవీందర్ రెడ్డి నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, నామిరెడ్డి కృష్ణారెడ్డి, చత్రపతి ,బడుగుల శేఖర్, దుర్గయ్య మాద లింగస్వామి పెరుమల్ల శేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు నకిరేకంటి శ్రీనివాస్, యాదగిరి, రాజా శేఖర్, పందిరిసతీష్, నకిరేకంటి మధు,తదితరులు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## లింగస్వామి పరామర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ రేముడాల లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందాడు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, గుడిపాటి లక్ష్మీనరసింహ, సాగర్ల గోవర్ధన్, ఇబ్రహీం, పాల శివ, సిలువేరు శేఖర్, వనమా నిఖిల్, గంగాపురం గణేష్, చొల్లేటి శ్రీకాంత్, మోబిన్ తదితరులు ఉన్నారు.

## పలువురి పరామర్శ

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



మున్సిపాలిటీ 12వ వార్డు మాజీ కౌన్సిలర్ లింగస్వామి కుమారుడు గణేష్ ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిజెపి నాయకులు గణేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లింగస్వామిని పరామర్శించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ నాయకులు చికెళ్ళమెట్ల అశోక్, కోనూరు సంజయ్ దాస్ గౌడ్, కన్నెబోయిన మహాలింగం తదితరులున్నారు.

## చిట్యాల వాసికి డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



చిట్యాలకు పట్టణానికి చెందిన ఏనుగు నరసింహారెడ్డి అదనపు కలెక్టర్ గా పదోన్నతి పొందారు. స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న నరసింహ రెడ్డి కి అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. 15 రోజులలో అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. ఏనుగు నరసింహారెడ్డి ప్రస్తుతం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిన్ననాటి మిత్రులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.

## నేడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన చేయనున్న ఎమ్మెల్యే

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*

మున్సిపాలిటీలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యే వేముల వీరేశం నేడు పరిశీలన చేస్తారని మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ లు తెలిపారు. త్వరలోనే అర్హులను గుర్తించి ఇండ్లను పంపిణీ చేయనున్నట్లు వారు వివరించారు.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

*ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 29*



నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ధనమ్మ కి సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పెద్దమండవకి చెందిన 85 ఏళ్ల ధనమ్మ వారి ఇద్దరు కొడుకులు భూషి, దశరథ, మస్కులర్ డిస్ట్రోఫీ తో బాధపడుతున్నారు, పేదరికం వెంటాడుతున్న కంటికి రెప్పలా వారిని కాపాడుకుంటుంది. ఆ కుటుంబానికి ఆదివారం వారి ఇంటికి వెళ్లి పదివేల రూపాయలు సాయం అందించారు.ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, వంగూరి వినయ్ పాల్గొన్నారు. బాధితులు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# బహుజన రాజ్యస్థాపనే ధ్యేయంగా ముందుకు సాగాలి

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన లక్ష్యముగా ముందుకు సాగాలని బహుజన రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను సాంబయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో బహుజన రాజ్యాధికార పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీరాముల పైడి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధిగా రాజకీయ బానిసలుగా అవమానాలకు అణిచివేతలకు గురవుతున్న బహుజన వర్గాల ప్రజలకు రాజకీయ విముక్తి రాజ్యాధికారం అందించడమే లక్ష్యంతో బహుజన మహనీయుల ఆశయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లి పాలకుల పరిపాలన వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బహుజన ప్రజలను పాలకులుగా తయారు చేయడం కోసం బహుజన రాజ్యాధికార పార్టీ ముందుకు వచ్చిందని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి



పేదవారు ఉపాధి ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో సమాన అవకాశాలు సాధించే దిశగా బహుజన రాజ్యాధికార పార్టీ బహుజన వర్గాల ప్రజల పక్షాన నిలబడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారముతో పాటు రాజ్యాధికారమే లక్ష్యముగా ప్రతి ఒక్కరు పనిచేయాలని పిలుపునిస్తూ ముఖ్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బహుజన మహనీయుల ఆశయాలను బహుజన రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు అందిస్తూ ముందుకు సాగుతూ బహుజన రాజ్యాధికార పార్టీలో ప్రతి ఒక్కరు రాజకీయ నాయకులుగా తయారు కావాలని ఆదిశగా పనిచేసూ రాభోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పిస్తూ పార్టీ నిర్మాణానికి తోడ్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుర్రి సాగర్, అంకేశ్వర రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పీసరి రజిత, ఎడ్ల రవి, రాష్ట్ర కార్యదర్శి లావుడియా మధూకర్, తనుగుల శ్రీకాంత్, ఎండి సాహిద, బాణాల మరియా, లాడే దేంఎంద్ర, రుద్రారపు హేమలత, లడే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నిషేదిత గుట్కా పట్టివేత

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త



పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో నిషేదిత గుట్కాను పట్టుకున్నట్లు సిఐ రఘుపతిరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సంపేటకి ఒక ఓమ్ని వ్యాన్‌లో ప్రభుత్వ నిషేదిత గుట్కా, అంబర్‌లు తీసుకొస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ రోడ్డు సర్వాపురం బంక్ వద్ద అట్టి వ్యాన్‌ను పట్టుకోవడం జరిగిందని వాహనంలో దాదాపు 2లక్షల విలువ చేసే గుట్కా, అంబర్ ప్యాకెట్లు లభ్యమైనట్లు ఇట్టి చర్యకు పాల్పడిన కమలాపురం గ్రామానికి చెందిన ముత్తినేని వీరన్నను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## గుండెబోయిన కొమురయ్య మృతి కార్మికోద్యమానికి తీరని లోటు

**-బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు**

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త



గత 40 సంవత్సరాల కాలం నుండి కార్మిక వర్గానికి సేవలందిస్తూ అనేక కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటాలు చేసిన గుండెబోయిన కొమురన్న మృతి కార్మిక వర్గానికి తీరని లోటని బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శనివారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందిన కొమురయ్య ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష ట్రేడ్ యూనియన్‌లో ఉద్యమ ప్రస్థానం ప్రారంభం చేసి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ వంతు పాత్ర పోషించాలని కేసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ పార్టీకి అనుబంధ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో కార్మికులను సంఘటితం చేసి స్వరాష్ట్ర సాధన కోసం, కార్మిక హక్కుల కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించారని కార్మిక హక్కులకు ఎక్కడ రాజీలేని పోరాటం చేసిన అనేక సమ్మెలకు నాయకత్వం వహించారని తుది శ్వాస వరకు తాను నమ్ముకున్న కార్మిక వర్గం కోసమే పనిచేసి తుది శ్వాస విడిచారని ఆయన చేతిలో అనేక మంది కార్మిక నాయకులుగా తయారయి నేటికి కార్మికుల కోసం పనిచేస్తున్నారని నేటి తరం కార్మికులకు కార్మిక నాయకులకు ఆయన జీవితం ఆదర్శమని వారి కుటుంబానికి కార్మిక వర్గం అండగా ఉంటుందని వారి మృతి కార్మిక వర్గానికి తీరని లోటు అని అన్నారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు రామదాసుని సన్మానించిన డ్యాగల శ్రీనివాస్

నర్సంపేట, జూన్ 29, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు చెన్నబోయిన రామదాసు పదవి విరమణ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ వారికి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, మేరుగు లక్ష్మణ్‌బాబు, కూచన శ్రీనివాస్, దూలం రాజేందర్, డ్యాగల శ్యామ్‌ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## నాచినపల్లి హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జూన్ 29, ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ చెట్ల క్రింద చెట్ల క్రింద కలుసుకున్న వేళ. మండలంలోని నాచినపల్లి హైస్కూల్‌లో 1999-2000లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన 113 మంది పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ముందుగా చదువులు చెప్పిన గురువులు విజయ్‌కుమార్, రమేష్‌బాబు, సదానందం, దేవికరుణ, శ్రీరామోజు ప్రభాకర్, నాతి వెంకటేశ్వర్లు, సరస్వతి, తప్పెట లక్ష్మినారాణ బోకేలతో శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. అనంతరం 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు అప్యాయతంగా పలకరించుకొని ఆలింగనం చేసుకొని చదువులు నేర్చుకున్న తరగతి గదులను తిరిగి గతంలో జరిగిన వాటిని ఒక్కసారి నెమరు వేసుకున్నారు. వివిధ స్థాయిలో విద్యార్థులు స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంద్యాల మమత రాజు, విద్యార్థులు పుట్టపాక రాజేందర్, మచ్చిక రాజు, బొమ్మెర రవికుమార్, బండారి రాజేందర్, సురేష్, రాజమల్లు, స్వామి, సునిల్, శిరీష, సుజాత, మాదాసి రఘు, పల్నాటి రాజు, రామకృష్ణ, సుమన్, రాధిక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు విరుద్ధంగా ఫెస్టిసైడ్స్ అమ్మితే చర్యలు తప్పవు

పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త



నిబంధనలకు విరుద్ధంగా ఫెస్టిసైడ్స్ అమ్మితే చర్యలు తప్పవని పర్వతగిరి సర్కిల్ ఎస్ఐలు బి.ప్రవీణ్, ఎల్.నరేష్, శ్రీనివాస్‌లు హెచ్చరించారు. ఆదివారం పర్వతగిరి మండలంలో గల ఫర్టిలైజర్స్ షాప్స్‌లో సిఐ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించగా సోమారంలో గల గుంటూరుపల్లెలోని వెంకటేశ్వర ఫర్టిలైజర్స్‌లో కాలం చెల్లిన సీడ్స్, ఫెస్టిసైడ్స్ సుమారు మూడు లక్షల 50 వేల విలువైనవి లభ్యమైనట్లు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను విక్రయించాలని, అక్రమంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

## మాజీ వార్డు సభ్యుడికి పరామర్శ

చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు చీకటి చిన్నరాజును కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మాజీ వార్డు సభ్యుడి తల్లి లక్ష్మి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, మాజీ ఎంపిపి కేతిడి వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, యూత్ అద్యక్షుడు బండి హరీష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిందం కుమార్, మాజీ సర్పంచ్ మాదారపు భాస్కర్, మంద సోములు, మాదారపు చంద్రయ్య, వెంకన్న, సప్పిడి సాగర్, గణేష్, తాడెం ప్రభాకర్, ఒరుగంటి ప్రభాకర్‌రావు తదితరులు ఉన్నారు.

## ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్ చేయవద్ద

**-ఎస్ఐ గోవర్ధన్**

నల్లబెల్లి, జూన్ 29, ప్రభాతవార్త



మొబైల్‌లో తరుచు వచ్చే ఎపికే ఫైల్‌లను ఎటువంటి పరిస్థితుల్లో ఓపెన్ చేయకూడదని ఓపెన్ చేస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని నల్లబెల్లి ఎస్ఐ వి.గోవర్ధన్ మండల ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ఎపికె, ఎస్‌బిఐ ఎపికె, పీఎం కిసాన్ ఎపికె, యూనియన్ బ్యాంక్ ఎపికె, సిఎస్‌ఇ ఎపికె, స్టడి బ్యాంక్ ఎపికె ఇకెవైసి ఎపికె అని వచ్చే ఫైల్స్‌ను మన మొబైల్‌లో ఓపెన్ చేసినట్లయితే మొబైల్ వెంటనే హ్యాక్‌కు గురవుతుందని ఆయన తెలియజేశారు. మీ ఫోన్‌లో ఉన్న డేటాతో పాటు మీ అకౌంట్‌లో ఉన్న డబ్బులు దొంగిలించబడుతాయని మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. ఇలాంటి ఎపికె ఫైల్స్‌ను ఓపెన్ చేసి అంతర్గత విషయాలను తెలియజేయకుండా ఉంటే మంచిదన్నారు. ఇలా ఇబ్బందులకు గురైన వ్యక్తులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సైబర్ క్రైం జరుగకుండా తగు న్యాయం పొందాలని ఆయన కోరారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్(పశ్చిమ) నియోజక పరిధి లోని**

**లబ్ధిదారులకు అంబేద్కర్ భవన్ లో**

**అందజేత కార్యక్రమం**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్(పశ్చిమ) నియోజక పరిధి లో ఈ నెల 30(సోమవారం) హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించబడుతుందని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ పరిధిలో సుమారు 800 మంది అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల అందజేత కార్యక్రమం సోమవారం అంబేద్కర్ భవన్ లో ఉ.10 గం.లకు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్‌లు హాజరై ధృవ పత్రాలను అందజేస్తారని ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులకు బల్దియా అధికారులు ఇప్పటికే చరవాణి ద్వారా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు స్వీకరించాలని సమాచారం అందజేయడం జరిగినందున లబ్ధిదారులు హాజరై ధ్రువపత్రాలను అందుకోవాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.



## అందుబాటులో లేని వార్డెన్లను సస్పెండ్ చెయ్యాలి

**ఎఐఎస్ఎఫ్ డిమాండ్**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలం లోని గోపాల్ పూర్ గ్రామములోఏఐఎస్ఎఫ్ గోపాల్పూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాయ్స్ హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందనీ విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారుఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన మండల నాయకులు చిర్ర సాయి, కొండ చరణ్ ఏఐఎస్ఎఫ్ గ్రామ అధ్యక్ష కార్యదర్శులు బన్నీ ,హర్షద్ హాస్టల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని హాస్టల్ బిల్డింగ్లో పెచ్చులూడి పెడుతున్నాయని వర్షాకాలంలో ఎక్కువ వర్షపాతానికి హాస్టల్ భవనం కూల్పోయే దశలో ఉందని సంబంధిత అధికారులు వెంటనే మరమ్మత్తులు చేయాలని అలాగే కిటికీలకు మెస్సీ డోర్లు లేకపోవడం వల్ల దోమలు లోనికి వచ్చి విద్యార్థులకు నిదుర లేకుండా చేస్తున్నాయని అన్నారు వసతి గృహాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సరిగా హాస్టల్కు రాని వార్డులను సస్పెండ్ చేయాలని ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు సమస్యలను పరిష్కరించకపోతే రోడ్లపై రాస్తారోకలుచేసి ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు .ఈ కార్యక్రమంలో మామునూరు శ్రీకాంత్ చెరుకు పవన్ రావుల సిద్దు కంచర్ల పున్నం గండికోట సురేష్ సాత్విక్ వరుణ్ సంజయ్ వల్లపు సిద్దు చీరల విగ్నేష్ అఖిల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ సమీపంలో లారీ కారు ఢీ

**పలువురికి తీవ్రా గాయాలు**

*ప్రభాత వార్త ఏల్కతుర్తి*

మండలం. గోపాల్పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ 36 కారు నడుపుతున్న సమయములో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో శ్రీకాంత్ కి తీవ్ర గాయాలు.కాగ స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ 108 వాహనంలో ఆసుపత్రి కి తరలించారు సంఘటనలో స్థలములో జరిగిన పూర్తి వివరాలు తెలియ లిసిఉంది స్థానిక పోలీస్ అధికారులు దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు



## ఘనంగావిశ్వనాథ్ రెడ్డి 39 వ వర్ధంతి

**సీనియర్ సభ్యులచే ఘన నివాళులు**

**సంఘ సభ్యుల శ్రేయస్సు ముఖ్యం**

**సభ్యుల వారసులకు రుణభారం ఉండదు:**

**మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి**

*భీమదేవరపల్లి జూన్ 29 ప్రభాతవార్త:*



భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచిన ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు కాశీ విశ్వనాథరెడ్డి 39 వ వర్ధంతి ప్రధాన కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సీనియర్ సభ్యులైన కటకం లక్ష్మీ ్మనారాయణ, మాడిశెట్టి తారాబాయి విశ్వనాథ్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి సంఘ సభ్యులతో పాటు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు విశ్వనాథరెడ్డి చూపించిన బాటలోనే సంఘం నిర్వహణ జరుగుతుందని అన్నారు. సంఘ సభ్యుల శ్రేయస్సు కోసమే సంఘం పాటుపడుతుందని సంఘ0 ప్రతి సభ్యునిది ఏ ఒక్కరిది కాదనిఅని గర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. సభ్యుడు మరణిస్తే వారసులకు అప్పు, రుణభారం అందించని మన సంఘం ఒక్కటే అని అని తెలిపారు. సంఘం సభ్యునికి సంబంధించిన వ్యవసాయానికి కావలసిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పెస్టిసైడ్స్, పనిముట్లు, అన్ని రకాల సేవలు తో పాటు మూడు అప్పులతో మొదలైన సంఘం 30 రకాల అప్పులు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుండి సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర చతిస్గడ్, కర్ణాటక, రాష్ట్రాలకు నాణ్యమైన విత్తనాలు అందించి అక్కడ రైతు అభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపారు.



అత్యవసర పరిస్థితుల్లో రైతుకు కావలసిన వైద్య రుణం, సభ్యుల పిల్లలకు ఉన్నత విద్య కోసం విద్యా రుణం, విద్యా ప్రోత్సాహకాలు, తోపాటు సీనియర్ సభ్యులకు పెన్షన్ సౌకర్యం, సభ్యులకు దహన సంస్కరణ ఖర్చులు, అందిస్తూ రైతుల సేవకే సంఘం పాటుపడుతుందని అన్నారు. సంఘం ఎన్నికల సమయంలో సభ్యులు ఏకతాటిగా ఉండడం వ్యవస్థాపక అధ్యక్షుని ఆత్మకు శాంతి చేకూరినట్టే అని సభ్యులను అభినందించారు. సంఘ సభ్యులు రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా ఉండడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జనరల్ మేనేజర్ మార్పాటి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు కడారి ఆదామ్, ప్రజల కార్యవర్గ సభ్యులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## కురుకుల్ల గా అమ్మవారి దర్శనం

**4వ రోజుకు చేరుకున్న భద్రకాళి**

**శాకాంబరీ ఉత్సవాలు**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్స వములు నాల్గవ రోజుకు చేరుకున్నాయి ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమైన నిత్యాహ్నికం, క్షీ రాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. ఆలయ ప్రధానార్ధకులు శ్రీ భద్రకాళి శేషు శాకంభరి ఉత్స వ నిర్వహణలోని నాల్గవ రోజు కార్యక్రమంలో భాగంగా అమ్మవారి దశ మహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి మరియు షోడశీ క్రమాని అనుసరించి ఉదయం “కురుకుల్ల“ గా మరియు సాయంకాలం “భేరుండా“ గాను అమ్మవారిని అలంకరించి నవరాత్ర విశేష పూజలు నిర్వహించారు. కురుకుల్లా మాత కాటుకలాంటి నల్లని చీకటి వర్ణముతో నుండి సముద్రమునందు మణిమయమైన నౌకాయానము అతిశీఘ్రముగా జరుపుచూ ప్రారబ్ధవశమున సంసార సాగరమునందు కొట్టుమిట్టాడుతున్న జీవులను తన నౌకయందు ఎక్కించుకొని దరిచేర్చును. భేరుండా మాత భక్తుల పాపములను శమింపజేయునని ఆలయ ప్రధానార్ధకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఆదివారం కూడా కావడంతో దేవస్థానమునకు అమ్మవారి దర్శనమునకు భక్తులు పోటెత్తారు. ఆలయ ధర్మకర్తలు బింగి సతీష్ గాండ్ల స్రవంతి, జారతి వెంకటేశ్వర్లు, చైర్మన్ డా. శివసుబ్రహ్మణ్యమ్ మరియు ఈఓ శ్రీమతి శేషుభారతి లు భక్తులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షి ంచారు. ఈ రోజు ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మిట్టపల్లి వెంకటేష్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ తోట పవన్ తదితరులున్నారు. అనంతరం వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణి గజానన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గోపాల్ పూర్ సోషల్ వెల్ఫేర్ లో వసతులు నిల్ సెలవులపై వెళ్లిన వార్డెన్

**తనిఖీ చేసిన డి డి ఎస్ వెల్ఫేర్ జి నిర్మల**

*ప్రభాత వార్త ఎల్కతుర్తీ*

మండలంలోని గోపాల్ పూర్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను తనికి చేసిన హన్మకొండ జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జి నిర్మల ఈ సందర్భంగా విద్యార్థులను వంట వండే కుక్ లను అడిగి తెలుసుకున్నారు వార్డెన్ భాస్కర్ రెడ్డి గత 15రోజుల నుండి రావడం లేదని మేమే రూములను శుభ్రం చేసుకొని వరండాలో కూడా సిపూర్లతో ఉడుసుకుంటామాని జిల్లా అధికారితో అన్నారు ర్మూలో కరంట్ ్నసప్లై లేదని వర్ష కాలములో బయటికి పోవాలంటే భయంగా ఉందని దోమాలకు సంబంధిన మెస్లు లేవాని దోమలతో ఇబ్బంది పడుచున్నమని అన్నారు అలాగే మంచినీళ్లు లేవాని బోరు నీళ్ళుతాగితే జ్వారల పాలు అవుచున్నమని కుకు లు మాతో పలు పనులు చెపిస్తు ఇష్టం వచ్చినట్లు మమ్ములను తిడుచున్నారని ఈసందర్భంగా అన్నారు పలు కుటుంబానికి సంబంధించిన విద్యార్థుల అడ్మిన్ కోసం వస్తె వార్డెన్ అందుబాటులో లేక విద్యార్థులు తిరిగి వెళ్ళిపోతున్నారని ఈసందర్భంగా అన్నారు..మా బాధలు ఎవ్వరికీ చెప్పుకోవాలి వార్డెన్ సర్ ఎప్పుడు వస్తాడో ఎప్పుడు పోతాడో తెలువదు మొత్తం కుక్ చూసుక్ను టారని ఆవేదన చెందుతూ డిడి గారికి వివరించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కిరిస్తున్న చెరువులు-కుంటలు



**బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :** కరువు ప్రాంతమైన బచ్చన్నపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటలను వెంటనే గోదావరి జలాలతో నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని, చెరువులు, కుంటలు ఎండిపోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కిరిస్తున్నాయని సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ల గోదావరి జలాలతో నింపామని, దీంతో రైతులు రెండు పంటలు పుష్కలంగా పండించారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. చెరువులు, కుంటలు ఎండిపోయి ఎక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువుల్లో నీళ్లలేని కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతన్నల బోర్లు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను భూమాత ద్వారా వెంటనే పరిష్కరించాలన్నారు. ఈప్రాంత వాళ్ల కేవలం వర్షాధారం మీదనే ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారని, ఇందుకుగాను గోదావరి జలాలతోనే చెరువులు నింపడం శరణ్యమన్నారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నేతలు కరికె కరుణాకర్, మినలాపురం కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల మోస్తారు వర్షం



**జనగామ టౌన్, జూన్ 29 ప్రభాతవార్త :** జిల్లాలో పలుచోట్ల వర్షం కురవడంతో రైతుల ఆశలుచిగురించినట్లయ్యియి. గత కొద్దిరోజులుగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడడంతో రైతులు ఆందోళనచెందారు. రైతులు వేలాదిరూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగుచేసేందుకుగాను దుక్కిదున్ని పత్తివిత్తనాలు విత్తిన మినహా వర్షం జాడ లేకపోవడంతో రైతన్నలకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. పలు మండలాలు, గ్రామాల్లో వరుణదేవుడి కరుణకోసం బోనాల సమర్పణలు, కప్పతల్లి ఆటలతో చిన్నారులు, గ్రామదేవతలకు బిందెలతో నీళ్లపోయడం లాంటి పూజలతో వరుణదేవుడు కరుణించినట్లు ఉన్నాడు. ఒక్కసారిగా ఆదివారం సాయంత్రం జిల్లాలోని పలుచోట్ల ఓ మోస్తారు వర్షంతో రైతుల కన్నుల్లో ఆనందం నింపింది. జిల్లాలోని తరిగొప్పుల మండలంలోని అంకుషాపురం, పోతారం గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో ఓ మోస్తారు వర్షం కురవగా, అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ పరిసర గ్రామాల్లో, రఘునాథపల్లి, జనగామలో ఈదురుగాలులతో కూడిన వర్షంతో వాతావరణం చల్లబడింది. పత్తిమొక్కలకు ఈవర్షంతో కొద్దిగా ఊరట లభించినట్లు కాగా, రైతులకన్నుల్లో ఆనందం నెలకొంది.

## వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటలు



**తరిగొప్పుల, జూన్ 29 ప్రభాతవార్త :** వరుణుడి కరుణ కోసం కర్రకు కప్పని కట్టి ఇంటింటా నీరు పోస్తూ వర్షాలు కురువాలని మండల పరిధిలోని పోతారం గ్రామంలో కప్ప తల్లి ఆటలు ఆదివారం ఆడారు . ఇది పాత తరం ఆచారమే అయినా వర్షాలు కురువక అల్లాడుతున్న రైతులు, ప్రజలు వర్షాలు కురువాలని వేడుకుంటూ కప్పతల్లిపై నీరు పోస్తూ మెక్కులు చెల్లించు కున్నారు. రైతులు, ప్రజలు కర్రకు కప్పతల్లిని కట్టి ఇవ్వగా, చిన్నారులు ఇంటింటా తిరుగుతూ రాగా, ప్రతి ఇంటి గుమ్మం ఎదుట కప్పతల్లిపై నీరు పోస్తూ వర్షాలు కురువాలని, సాగు చేసిన పంటలు కాపాడాలని అందరూ వేడుకున్నారు. వర్షాకాలం ఆరంభం కావడం తో విత్తనాలు విత్తిన రైతులు వర్షం పడక పోవడం తో దిగాలు చెందుతున్నారు. అప్పుడప్పుడు పడిన చిరుజల్లులే తప్ప ఓ మెస్తారు వర్షాలు కురిసిన దాఖలాలే లేవు. భూముల్లో మెలకెత్తిన మెలకలు వాడిపోవడంతో ఆవేదనలో మునిగిన రైతులు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. తాము చేసే ప్రయత్నాలు చేస్తే వరుణిడి కరుణతో వర్షాలు కురుస్తాయనే నమ్మకంతో కర్రకు కట్టిన కప్పతల్లిని చిన్నారులు కేరింతలు వేస్తూ ఊళ్లోని ఇంటింటా తిప్పారు. గ్రామస్తులు తమ గుమ్మం ఎదుట కప్పతల్లిపై నీరు పోసి వర్షాలు కురువాలని మెక్కుకున్నారు.

## ఫోటోగ్రాఫర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక

**తరిగొప్పుల, జూన్ 29 ప్రభాతవార్త :**



ఉమ్మడి వరంగల్ ఫోటోగ్రాఫర్స్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు విజయ్ కుమార్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి ఆధ్వర్యంలో తరిగొప్పుల మండల నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోలోజు రాజేష్, ఉపాధ్యక్షులుగా పబ్బోజు రాంబ్రంహాచారి, ప్రధాన కార్యదర్శి భైరిసాయి కుమార్, కోశాధికారి మ్యాకేల మహేష్, సహాయ కార్యదర్శి బెజ్జరబోయిన అరవింద్ కార్యవర్గ సభ్యులుగా సాంబరి రవి, తాటికొండ మధులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గౌరవాధ్యక్షుడు నామ్ శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మెర్గోజు సుధాకర్, చిల్పూర్ మండలాధ్యక్షుడు వద్దుల కుమార్ ద్రాక్షపల్లి ప్రసాద్, సొంటెక్క కుమార్,తిరుమలేష్, శ్రావణ్ ,శ్రీకాంత్, కిషన్,వినయ్, నూనె రమేష్,తదితరులు పాల్గోన్నారు.

## వరుణదేవుడికి బోనాలు సమర్పణ

**రఘునాథపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :**



గబ్బుట నిడిగొండ గ్రామంలో వర్షాలు కురవడంలేదని మహిళలు బిందెలతో నీళ్ల తీసుకువెల్లి గ్రామ దేవతలకు, బొడ్రాయికి జలాభిషేకం చేసి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. వర్షాలు సంవృద్ధిగా పడాలని పాడి,పంటలు బాగుండాలని వేడుకున్నారు.

## పల్లాకు పరామర్శ

**నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :** గాయపడిన డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ని మండల టిఆర్ఎస్ నాయకులు ఆదివారం పరామర్శించారు, ఆయన త్వరగా కోలుకొని నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతూ ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో పార్టీ టౌన్ అధ్యక్షుడు నక్కల రవియాదవ్, గంగం ప్రవీణ్‌రెడ్డి, మహేశ్వరం రామకృష్ణ, చిలుమోజు రాజు, మారబోయిన నరసింహులు, కూకట్ల రవియాదవ్ తదితరులు ఉన్నారు.

## బీసీ కాలనీలో సీసీరోడ్డు పనులు ప్రారంభం



**నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధికి నోచుకున్నాయని డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి అన్నారు. డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సూచనలతో మండల కేంద్రంలోని బీసీ కాలనీలో రూ.20 లక్షలతో ఆదివారం సీసీ రోడ్డు పనులను పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఎన్నికల హామీలను అమలు చేస్తూ పేద ప్రజల కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదర్శనీయుడన్నారు. కార్యక్రమంలో జిల్లా, మండలనాయకులు రామకృష్ణ ప్రజ్ఞాపూర్ అంజయ్య, భూపతిరెడ్డి, శివరాత్రి మహేష్, బోయిని ఐలయ్య, మూల కరుణాకర్, కొండ బాలయ్య, దేవరకొండ మల్లేశం, వెంకట్‌రెడ్డి,అవినాష్ పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి నిత్యావసర సరుకుల అందచేత

**నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :** నర్మెట కు చెందిన కందకట్ల యాదగిరి కుమార్తె కవిత ఆనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందింది.



గంగం ట్రస్ట్ నిర్వాహకుడు డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి పార్టీ నాయకుల తోకలిసి ఆదివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. పరామర్శించిన వారిలో వలబోజు శ్రీనివాస్, కన్నబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపూర్ అంజయ్య, భూపతిరెడ్డి శివరాత్రి, మహేష్, పులి రమేష్, కందకట్ల వీరమల్లు, నాగరాజు, శ్రీహరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## వానదేవుడి కరుణకోసం పూజలు

**నర్మెట, జూన్ 29 ప్రభాతవార్త :**



వానదేవుడా కరుణించు అంటూ నర్మెట మండలంలోని గండిరామారంలో ఆదివారం మహిళలు, చిన్నలు, పెద్దలు బిందెలతో గ్రామదేవతలకు నీళ్ల పోశారు. ముందుగా రుతు పవనాలు రావడంతో రైతులు ఆనందంతో విత్తనాలు కొనుగోలుచేసి పత్తివిత్తనాలు నాటారు. కానీ వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో వర్షాలు బాగా కురిసి వరుణదేవుడి కరుణతో పంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలు చల్లగా ఉండాలని దేవతలకు మొక్కులు సమర్పించుకున్నారు.

## వరుణుడి రాకతో రైతుల్లో చిగురించిన ఆశలు

**తరిగొప్పుల, జూన్ 29 ప్రభాతవార్త :**



వర్షం కురవడం వలన రైతుల ఆశలు చిగురించాయి. గత కొద్ది రోజులుగా వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందారు,ఆదివారం ప్రారంభం ఐన వర్షంతో సాగు పనులు మళ్లీ ప్రారంభించే అవకాశం వచ్చింది. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా.. సకాలంలో వర్షం కురువకపోవడంతో వరుణదేవుడు ఎప్పుడు కరుణిస్తాడోనని రైతులు నిత్యం ఆకాశం వైపు చూశారు. వర్షాలు కురవాలని పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ ఆటలు, చిన్నారులు కప్పతల్లి ఆటలు ఆడారు. చిన్నారులు, మహిళల ప్రయత్నాలు ఫలించాయి. ఎట్టకేలకు ఆదివారం సాయంత్రం మండల కేంద్రంతో పాటు అంకుశపురం, పోతారం తదితర గ్రామల్లో ఓ మోస్తారు వర్షం కురవడంతో రైతులు సంతోషపడ్డారు.

## పల్లాను పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు

**బచ్చన్నపేట, జూన్ 29 ప్రభాతవార్త :**



ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారినివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా. పల్లారాజేశ్వర్ రెడ్డిని బిఆర్ఎస్ జనగాం జిల్లా యువ నాయకులు గంగం శివారెడ్డి, మిన్నలాపురం శ్రీనివాస్, దండుగుల అశోక్, ఎం.సందీప్ గౌడ్, తడకపల్లి గణేష్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. పల్లా త్వరగా కోలుకోవాలని కొడవటూరు సిద్దేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.

## చింతస్వామిని పరామర్శించిన రాజయ్య

**రఘునాథపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :**



, శ్రీమన్నారాయణపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతస్వామి తల్లి చింత పోచమ్మ ఇటీవల మరణించగా ఆదివారం స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య వారి స్వగృహానికివెల్లి వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో కూడా భక్తులకు సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక నిర్ణయాలు

యాదగిరిగుట్ట, జూన్ 29 ప్రభాత వార్త

శ్రీ లక్ష్మీ ౖ నరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ఆదివారం కార్యనిర్వాహణాధికారి ఎస్. వెంకట్రావు ప్రధాన కార్యాలయం లో ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో కొండపైన గల సెక్యూరిటీ సి సి కెమెరాల మానిటరింగ్ సిస్టమ్ వాటి పనితీరును మెరుగుపరుచుటకు గాను అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎస్.పి.ఎఫ్. హోంగార్డ్ సిబ్బంది సంఖ్యను పెంచుచూ, ఆలయ భద్రతను కట్టుదిట్టము చేయుటకు ఆదేశించారు. ఆలయ భద్రత దృష్ట్యా



ఆలయ పరిసర ప్రాంతములలో ఆధునిక సాఫ్ట్వేర్ సిసి కెమెరాలను ఆధనముగా ఏర్పాటు చేయుచూ, భద్రత పర్యవేక్షణ కోసం తగు చర్యగైకొనుటకు గాను సంబంధిత అధికారులకు సూచించారు. దేవస్థానం ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు యంత్రాంగం సన్నద్ధం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం ఆలయ ఈవో ఐఏఎస్ వెంకట్రావు నేతృత్వంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం పరిధిలోని ఐదు ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు. జూలై నెలలో నిర్వహించే ఈ వన మహోత్సవ కార్యక్రమానికి అవసరమయ్యే మొక్కలను సమకూర్చుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. వాహన పూజల స్థలం: శ్రీ స్వామివారి దర్శనార్థమై విచ్చేయు భక్తుల వాహన పూజ సులభంగా చేసుకొనుటకు కొండ కింద గల ఘాట్ రోడ్డు2 సర్కిల్ పక్కన గల స్థలంలో ఏర్పాటుకు ఆదేశించారు

# కాసులు కురిపిస్తే కాలుష్యం ఖతమైనట్లేనా..

-గ్రామ పెద్దలకు పైకం ముడితే ఇటుకబట్టీలు ఇంట్లో కూడా పెట్టొచ్చు..-అనుమతుల సాకుతో అక్రమాలకు తెరలేపిన వైనం

-అనధికార వసూల్ రాజాలు గ్రామ పెద్దలే-గళమెత్తిన గొంతులు నేడు మూగబోయాయి..

## -గ్రామాభివృద్ధి పేరిట లక్షల రూపాయలు వసూలు

చింతపల్లి,29జూన్,ప్రభాతవార్త:

మండ పరిధిలోని తీదేడు,నసర్లపల్లి, గడియగౌరారం, దేన్యతండా, చింతపల్లి, కుర్మపల్లి,ఉమ్మాపురం,తిరుమలపురం,తదితర గ్రామాలలో ఇటుకల వ్యాపారం జోరుగా కొనసాగుతూ ఇటుకబట్టీలకు చింతపల్లి మండలం అడ్డాగామారింది.ఇటుకబట్టీలనుండి వెలువడే దుమ్ముధూళితోపాటు వాయుకాలుష్యం కారణంగా పరిసరప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,పంటలు, పక్షులు, జంతువులు,సమస్త జీవజాలం కాలుష్యకోరల్లో చిక్కుకుని విలవిల్లాడే పరిస్థితులు దాపురించాయని గగ్గోలుపెడుతూ పర్యావరణాన్ని రక్షిస్తూ,ప్రజల,పశుపక్ష్యాదుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ ఉధ్యమాలు చేస్తూ బిగ్గరగా నినదించిన గొంతులకు నేడు బ్రేక్ పడింది.అక్కడినుండి ఇటుక బట్టీలు లేకుండా పోయాయా లేక కాలుష్యంరాకుండా కంచె ఏర్పాటు చేశారా తెలియదుకానీ అప్పుడు గళమెత్తిన గొంతులు ఇప్పుడు మూగబోయాయి.పర్యావరణాన్ని పరిరక్షిస్తామని ప్రగల్భాలు పలికిన కంఠాలకు కాలంచెల్లిందా..కాలుష్యంతో కాకావికలమవుతున్న ప్రాణాలను కాపాడాలని కదనానికి సిద్ధమైన ప్రజా ఉధ్యమ ప్రస్తానం ఎందుకు అర్థాంతరంగా ఆగిపోయిందనే సందేహాలకు విస్తుపోయే సమాధానాలు వస్తున్నాయి.ఆ సమాధానాలు మండల ప్రజల మనసులను బల్లెంతో గుచ్చినట్టుగా తిరిగి ప్రశ్నిస్తున్నాయి. ఒకప్పుడు



కాలుష్యంతో జీవజాతులకు తీవ్ర ప్రాణ నష్టం జరుగుతుందని నసర్లపల్లి గ్రామానిక చెందిన ప్రజలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడంతోపాటు జిల్లా,మండల అధికారులకు ఇటుకబట్టీలను మూసివేయాలని వినతి పత్రాలు అందజేసిన పోరాటంకాస్తా పైసలఆరాటంలో అటకెక్కిందా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఇటుక బట్టీలనుండి ఇటుకలు జిల్లా సరిహద్దులు దాటి తరలిపోతుండటంతో మంచి డిమాండ్ పెరగడంతో ఇటుకబట్టీల వ్యాపారస్తులు ఆయా గ్రామాల ప్రజలనుండి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తంకాకుండా ఉండటానికి కొంతమంది గ్రామపెద్దలు గ్రామాభివృద్ధి ముసుగులో లక్షల రూపాయలు ముట్టచెబుతున్నారని,కొంతమంది గ్రామ పెద్దలు బట్టీల వ్యాపారులు ఇచ్చే లక్షల రూపాయలను అకౌంట్లో వేసుకుని రొటేషన్ చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.అందులో భాగంగా నసర్లపల్లి గ్రామపెద్దలు అధిక మొత్తంలో లక్షల రూపాయలను వసూలు చేసుకొని గ్రామాభివృద్ధిపేరిట వసూలైన సొమ్మును బ్యాంకుల్లో నిలువ చేసుకుంటున్నారని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.కాలుష్యకోరల్లో గ్రామప్రజల ప్రాణాలు గాల్లో దీపంలో మారాయని,నాడు రోడ్డెక్కిన గ్రామప్రజలు జిల్లా కలెక్టర్నుండి మండలస్థాయి అధికారుల వరకు



వినతిపత్రాలను అందజేసి రోడ్డుపై రాస్తారోకోలు చేసి తమ నిరసన వ్యక్తంచేసి పెద్దమనుషులుగా చలామణి అవుతూ కాలుష్యంమాట పక్కనపెట్టి నేడు కాసులకు కక్కుర్తిడి ఇటుకబట్టీల వ్యాపారస్తులకు పూర్తిగా సహకరిస్తున్నారనేది టాక్.ఇంత జరుగుతున్నా గ్రామాలలలో సామాన్య ప్రజానీకానికి ఈ తతంగమంతా తెలియకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది.నాడు అమాయక ప్రజలను ఉసిగొల్పి నేడు తమ స్వార్థంతో ఇటుక బట్టీల వ్యాపారస్తులతో అక్రమ లావాదేవీల వ్యాపారం కుదుర్చుకొని గ్రామసంక్షేమాన్ని గాలికి వదిలారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గ్రామాభివృద్ధి పేరిట వసూలు చేసిన పెద్దమొత్తంలోని లక్షల రూపాయలు దర్వినియోగం అవుతున్నాయని గ్రామస్తులు ఆంధోళన చెందుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ ఇటుక వ్యాపారాలు అరికట్టి బట్టీలను నివాస ప్రాంతాలకు దూరంగా తరలించి,పెద్దమనుషుల రూపంలో జరిగిన

లావాదేవీలపై విచారణజరిపి సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని,పెద్ద మొత్తంలో

వసూలు చేసిన సొమ్మును గ్రామాభివృద్ధికి వినియోగించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

# యాదాద్రిలో భక్తుల సందడి

యాదగిరిగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త

!!యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి ౖనరసింహ స్వామి వారి ఆలయానికి ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. స్వామి వారిని దర్శించుకోడానికి ప్రముఖులు, భక్త జనం పోటెత్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు.శ్రీ లక్ష్మీ ౖనరసింహ స్వామి ధర్మ దర్శనానికి సుమారు 3 గంటల సమయం, ప్రత్యేక దర్శనానికి గంట సమయం పట్టింది.ఈ సందర్భంగా భక్తులు శ్రీ లక్ష్మి ౖ నరసింహ స్వామి వారి నిత్యాకల్యాణం, శ్రీ సుదర్శన నారసింహ హోమంలో పాల్గొన్నారు. స్వామి వారి మొక్కులు తీర్చుకున్నారు, ప్రసాదాలు కొనుగోలు క్యూ లైన్లలలో బారులు తీరారు. అర్జీత సేవలు దైవదర్శనాలతో అధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రత్యేక దర్శనం, ఉచిత దర్శనం క్యూ లైన్ లలో భక్తులు వేచి ఉన్నారు. ప్రధాన ఆలయంతో పాటు అనుసంద శివాలయం లో అరాదాన పర్వాలు కొనసాగాయి. కొండ క్రింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో స్వామి వారి వ్రత పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణ కట్ట, పుష్కరిణి, ఆలయ పరిసరాల్లో యత్రికుల వాహనాలతో పార్కింగ్ నిండిపోయింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో అధికారులు తగు చర్యలు చేపట్టారు.



# కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకుడు నిజాముద్దీన్ మృతి

హుజూర్‌నగర్ రూరల్,జూన్ 29,ప్రభాతవార్త:



లింగగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ నిజాముద్దీన్ (62) గుండెపోటు తో ఆదివారం మృతి చెందారు.మంత్రి ఉత్తమ్ కు మార్‌రెడ్డి కి ముఖ్య అనుచరుడిగా ఉంటూ లింగగిరి గ్రామసర్పంచ్ గా సేవలందించారు. గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషిచేసారు.రిజర్వేషన్ల వల్ల ఆయన భార్య ఫాతిమా నిజాముద్దీన్ ఎంపీటీసీగా,జడ్పీటీసీగా ఎన్నికయ్యి సేవలందించారు.నిజాముద్దీన్ గ్రామంలో ఎన్నో సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ప్రస్తుతం నిజాముద్దీన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గా పనిచేస్తున్నారు. కాంగ్రెస్ , సిపిఎం,పలు ట్రేడ్ యూనియన్ నాయకులు,గ్రామ ప్రజలు,నిజాం పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళిలు అర్పించారు.నివాళిలు అర్పించిన వారిలో సిపిఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి,పోషనబోయిన హుస్సైన్,దుగ్గి బ్రహ్మం,ఎల్లారెడ్డి,ఐఎన్‌టియూసి నియోజకవర్గఅధ్యక్షుడు బెల్లంకొండగురవయ్య గౌడ్ పాల్గొన్నారు.

# మహాన్యూస్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



హుజూర్‌నగర్ రూరల్,జూన్29,ప్రభాతవార్త:

సమాజంలో పేరు ప్రఖ్యాతలున్న వ్యక్తులపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మహాన్యూస్ ఛానెల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి డిమాండ్ చేశారు.మండలంలోని గోపాలపురంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటిఆర్ తో పాటు బిఆర్ఎస్ నేతలపై ఆధారాలు లేకుండా మీడియా ముసుగులో నిరాధారమైన ఆరోపణలు ప్రసారం చేస్తూ పార్టీతో పాటు పార్టీలో ఉన్న అగ్రనేతలపై తప్పుడు ప్రచారం చేస్తూ విషం చిమ్ముతున్న మహాన్యూస్ ఛానెల్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్టాన్ని సాదించిన ఉద్యమనేత కేసిఆర్ కుటుంబం పై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.ఈ తతంగమంతా అదికారపార్టీ నాయకుల అండతోనే నడుస్తుందని మండిపడ్డారు.ఆంధ్రా ప్రాంతానికి చెందిన కొన్నిమీడియా సంస్థల యజమాన్యం చిల్లరకోసం జర్నలిజం ముసుగులో తెలంగాణలో వ్యవహరిస్తున్న తీరు వల్ల ప్రజాస్వామ్యం లో ఫోర్త్‌ఎస్టేట్ అయిన మీడియా పట్ల ప్రజలలో నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఇటువంటి చర్యలను బిఆర్ఎస్ పార్టీశ్రేణులు గాని,తెలంగాణ సమాజం గాని చూస్తూ ఊరుకుండదని హెచ్చరించారు. మరోసారి నిరాధారమైన వార్తలు ప్రసారం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ సమావేశం లో ఎంపీటీసీ చీకూరి రాజారావు,సీతారాంపురం మాజీసర్పంచ్ అద్దంకి సైదేశ్వరావు,గ్రామపార్టీ అధ్యక్షులు హుస్సేన్ మియా,మండలయూత్ అధ్యక్షులు వీరమళ్ళ సుందరయ్య,వీరబాబు,ఉపేందర్,వెంకటేశ్వర్లు ,ఆనంద్ ఉన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా



యాదగిరిగుట్ట జూన్ 29 ప్రభాత వార్త

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ ౖ నరసింహ స్వామి వారిని ఆదివారం కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషనల్ సెక్రటరీ యోగితా రాణా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఈ సందర్భంగా ఆమెను ఆలయం మర్యాదలకు స్వాగతం పలికారు. స్వయంభుల దర్శనం తర్వాత అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా డీఈఓ దోర్భల భాస్కర శర్మ స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి అభిషేక లడ్డూ ప్రసాదాన్ని ఇచ్చారు.

# కలకోవలో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన



మునగాల జూన్ 29 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవ లో నూతన ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన ను ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల .నాగరాజు మాదిగ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ, ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయడంలో భాగంగా ఆదివారం కలకోవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ దిమ్మెకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన జండా దిమ్మెలనునిర్మించుకొని ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలనికోరారు .ఈకార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాతకోట్ల .బాలయ్య మాదిగ మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, కుడుముల వీరయ్య, మాతంగి ఏసుబాబు, చిర్రా అంజయ్య, మంద రాజేష్, పాతకోట్ల సురేష్, మునగలేటి .వెంకటేశ్వర్లు, చిర్రా. వీరబాబు, పాతకోట్ల .గోవర్ధన్, చీర్ర .వంశీ, గద్దల.గిరి, కన్నెకంటి. ఉప్పలయ్య, చిర్రా వివేక్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



కోదాడ జూన్ 29, ప్రభాతవార్త :

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలో 8వ వార్డు నందు 6 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు ను ఆమె ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక బద్ధంగా జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసుల విజ్ఞప్తి తో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉండి ప్రభుత్వ పథకం జాప్యం జరిగినట్లయితే తనని నేరుగా కలవాలని కోరారు. అనంతరం ఉత్తమ్ పద్మావతి నగర్ కాలనీలో పార్కును, సెగ్రిగ్రేషన్ డంపింగ్ యార్డ్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ మ్నారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు తునం కృష్ణ, రామినేని శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థిని పరామర్శించిన బ్రదర్ దానియేల్

మఠంపల్లి. జూన్ 29 ప్రభాతవార్త.

జీవితం ఎలాంటి స్థితిని ఇచ్చిన అంగీకరించి ముందుకు సాగుతూ జీవితంలో గెలవాలి అని వివేకవర్ధిని పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయుడు బ్రదర్ దానియేలు అన్నారు. 198788 సంవత్సరంలో వివిహెచ్ఎస్ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి పోతబత్తిని శ్రీనివాస్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తన కాలు కోల్పోవడంతో విషయం తెలుసుకున్న బ్రదర్ దానియల్ శ్రీనివాసును పరామర్శించి అతనిలో మనోధైర్యాన్ని నింపాడు ఆత్మస్థైర్యం కోల్పోరాదని తదుపరి జీవితాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని శిష్యుడికి మనోబలాన్ని ఇచ్చారు ఎన్నో సంవత్సరాల క్రితం తన వద్ద చదువుకున్న శిష్యుణ్ణి గుర్తుపెట్టుకుని తనని పరామర్శించడానికి వచ్చిన ప్రధానోపాధ్యాయుని చూసి శ్రీనివాస్ బావుద్వేగాని కి గురయ్యాడు

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం



నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో ఆదివారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు. మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచార నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. అవగాహన కల్పించారు. మద్యపానం, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. అదేవిధంగా ఫ్లెక్సీ చేత పట్టుకొని విచిత్ర వేషాధారణతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరచాలని యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలన్నారు. మత్తు పదార్థాలను దరిచేరనీయవద్దన్నారు. ఉపాధ్యాయుడు ప్రభాకర్ చేస్తున్న ప్రచారం అభినందనీయమన్నారు. అందరి సహకారంతో గ్రామాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



మునగాల జూన్ 29 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హమాలీ వర్కర్స్ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది .వేంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఆదివారం మునగాల మండలం హమాలీ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పోరేట్ కంపెనీలకు లాభాలు తెచ్చే లేబర్ కోడులను తేవడం వల్ల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేస్తున్నారని అన్నారు .దేశం లో ఎగుమతి దిగుమతి చేసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక పోవడం అన్యాయమన్నారు. హమాలీ పని చేస్తున్న హమాలీ కార్మికులకు నడుములు వంచి, బరువులు మోసి పని చేయడం వల్ల మోకాళ్ల నొప్పులు, గుండె జబ్బులు, టిబి జబ్బులు వచ్చి ముప్పై ఏండ్ల కు వృద్ధాప్యం లోకి వస్తూ చనిపోతున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మె లో అన్నీ రంగాల లో పని చేసే కార్మికులు అసంగిటిత రంగ కార్మికులు, ప్రభుత్వ సెక్టార్ లో పని చేసే ఉద్యోగ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశం లో సీఐటీయూ మునగాల మండల కన్వీనర్ బచ్చలకూరి .స్వరాజ్యం, హమాలీ యూనియన్ అద్యక్షుడు మైసయ్య గౌడ్, అంజయ్య, మురళి, సైదులు సాలయ్య, జంబయ్య, వీరన్న, జానయ్య, మోహన్, వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలి

నడిగూడెం, జూన్ 29, ప్రభాతవార్త:

ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ కోరారు. సాగర్ ఎడమ కాలువపై నిర్మించిన పథకాలన్నీ నిర్వహించే బాధ్యత ప్రభుత్వం చేపట్టాలన్నారు. రైతులు నిర్వహించలేని పరిస్థితి నెలకొందన్నారు. లిఫ్ట్ లన్ని పూర్తిస్థాయిలో నడిచేలా నిర్దేశించిన ఎకరాలకు నీరందేలా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల కింద నిర్దేశించిన ఎకరాలకు నీరంధక వందలాది ఎకరాలు భీళ్లుగా ఉన్నాయన్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వము తెచ్చిన నాలుగు లేబర్ కోడు లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వము రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. లేబర్ కోడ్ లతో నష్టం జరుగుతుందన్నారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9 న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.






# ద్విచక్ర వాహనం పై నుండి జారిపడి మహిళా మృతి

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన చింత కింది రాజమణి (55) అనే మహిళ ద్విచక్ర వాహనం పై నుండి పడి ఆదివారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రాజమణి ఈనెల 27న వ్యక్తిగత పనుల నిమిత్తం రేగొండ మండలం కాకర్ల పల్లె కు వెళుతున్నట్లు చెప్పారు. తిరుమలాపురం గ్రామ శివారులో ద్విచక్ర వాహనానికి పంది అడ్డు వచ్చినట్లు చెప్పారు. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన రాజమణి ద్విచక్ర వాహనంపై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలు అయినట్లు చెప్పారు. మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో ప్రధమ చికిత్స అనంతరం వైద్యుల సలహా మేరకు హనుమకొండ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమించడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గ మధ్యలో రాజమణి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతురాలి కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మృతురాలికి భర్త రవీందర్ ఉన్నారు.

# మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలుగా గోలి లావణ్య ఎన్నిక

భూపాలపల్లి, జూన్ 29, ప్రభాతవార్త



భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ) జిల్లా నిర్మాణ మహాసభ లో జిల్లా అధ్యక్షురాలు గా లావణ్య ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర సమితి సభ్యురాలు కోరిమి సుగుణ తెలిపారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా నిర్మాణ సభలో మహిళలు ఎదురుకుంటున్న సమస్యల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించు కున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గోలి లావణ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను నిలుపుకోవాలని ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు 2500 రూపాయల కేటాయిస్తామని చెప్పి ఆ హామిని నిలుపుకోలేదని తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన భారత జాతీయ మహిళా సమైక్య నాయకత్వానికి, సిపిఐ పార్టీ జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలియజేస్తూ మహిళా సమాఖ్య అభివృద్ధి కోసం పాటుపడతానని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన పోరాటాల నిర్వహిస్తామని గోలి లావణ్య తెలిపారు.

# ప్రైవేట్ పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులు...!?

చిట్యాల, జూన్ 29 ప్రభాతవార్త:

మండలంలో నీ ప్రైవేట్ పాఠశాలలకు విద్యాశాఖ కొమ్ము కాస్తూ వత్తాసు పలుకుతున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇస్తున్న మామూళ్ల మత్తుకు దాసోహం అంటున్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపణలు గుర్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలోని ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో కొంతమంది విద్యార్థులను ఆకర్షిస్తూ ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు. గతంలో ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులకు విద్యాశాఖ అధికారులు మోకాలు ఒడ్డు తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల పేర్లను డైస్ తొలగించాలని , పలుమార్లు విజ్ఞప్తి చేసిన అధికారుల నుండి స్పందన లేకపోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత శాఖ జిల్లా అధికారులు స్పందించి , ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకొని , బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు సహకరించాలని విద్యార్థి సంఘాలు, ప్రభుత్వ ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఏఈ అందించిన లేఖ ప్రకారం తహసిల్దార్ ద్వారా ఇసుక కూపన్ జారీ**

**స్వశక్తి మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్‌ల నిర్వహణ**



**ఖమ్మం, జూన్ 29, ప్రభాతవార్త**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా ఇసుక సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. బోనకల్ మండలంలోని కలకోట, బ్రాహ్మణ పల్లి, రాయన్న పేట, ముదిగొండ మండలంలో గంధసిరి, గంగాపురం, పెద్ద మండవ, చింతకాని మండలంలో చిన్న మండవ, మధిర మండలంలో కమ్మంపాడు, చిలుకూరు, నక్కల గరుబు, ఎర్రుపాలెం మండలంలో తక్కెల పాడు, ఇంగాలి, చొప్పకట్లపాలెం, తిరుమలాయపాలెం మండలంలో ముజిడు పురం, హైదర్ సాయి పేట, కూసుమంచి మండలంలో జక్కేపల్లి, తల్లాడ మండలంలో గొల్లగూడెం, వైరా మండలంలో ఖానాపురం, వెప్పలమడక వద్ద ఇసుక రీచ్ లను గుర్తించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తుందని, ఎటువంటి సీనరేజి చార్జిలు ఉండవని అన్నారు. మండల హౌసింగ్ శాఖ ఏ.ఇ. ఇందిరమ్మ లబ్ధిదారుల వివరాలు, ఇంటి నిర్మాణ స్థలం, అవసరమైన ఇసుక వివరాలతో సంబంధిత తహసిల్దార్ కు నిర్ణీత నమూనాలో ప్రతిపాదనలు అందిస్తారని కలెక్టర్ తెలిపారు.ఏఇ అందించిన ప్రతిపాదనలు ఆధారంగా తహసిల్దార్ లబ్ధిదారులకు కూపన్ జారీ చేస్తారని, ఆ కూపన్ 3 రోజుల వరకు చెల్లుబాటు అవుతుందని అన్నారు. తహసిల్దార్ జారీ చేసిన కూపన్ ఆధారంగా సంబంధిత పంచాయతీ కార్యదర్శి ట్రాక్టర్ వే బిల్లు జారీ చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జిల్లాలో ఏ ఇసుక రీచ్ నుంచైనా తమకు కేటాయించిన ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఇసుక రీచ్ లను స్వశక్తి మహిళా సంఘాలు పర్యవేక్షిస్తారని, లబ్ధిదారులు వారికి కేటాయించిన మేర మాత్రమే ఇసుక లోడు తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఇసుకను కేవలం మనుషులు మాత్రమే లోడ్ చేయాల్సి ఉంటుందని ఎటువంటి మేషినరీ వాడకం అనుమతి లేదని అన్నారు.ఎడ్ల బండ్లు లేదా ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుక తరలించాల్సి ఉంటుందని, ఉదయం 6.00 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు మాత్రమే ఇసుక తరలింపు చేయాలని, రాత్రి వేళలో ఇసుక తరలింపుకు అనుమతి లేదని కలెక్టర్ తెలిపారు. ఇట్టి సదుపాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు కాంట్రాక్టు కార్మిక హక్కుల పరిరక్షణ సంఘం మద్దతు

**రుద్రంపూర్, జూన్ 29 – ప్రభాతవార్త:**

సింగరేణి ఏరియా అయినటువంటి భూపాలపల్లి ఏరియాలో పనిచేస్తున్నటువంటి ప్రైవేట్ సెక్యూరిటీ గాడ్ సమస్యలపై కాంట్రాక్టు కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం పూర్తి మద్దతుని తెలియజేయడం జరుగుతుందని కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం జనరల్ సెక్రటరీ మడి పల్లి కరుణాకర్ తెలిపారు. కొత్తగా రెడ్డి బ్రదర్స్ కాంట్రాక్టు పొందడం జరిగింది కానీ వారు మాత్రం గతంలో పనిచేసిన వారిని కాకుండా కొత్త సిబ్బందిని ఏర్పాటు చేసుకుందామనడం చట్టరీత్యా నేరమని గతంలో పనిచేసిన వారికే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డ్రెస్ కోడ్ కొత్తగా పొందినటువంటి రెడ్డి బ్రదర్స్ యాజమాన్యమే వారికి అందించాలని లేనిపక్షంలో ఈ విషయం మీద డైరెక్టర్ పా గారిని మా సంఘం ఆధ్వర్యంలో కలిసి వారికి న్యాయం జరిగే విధంగా చేయాలని వారికి వినతి పత్రాన్ని కూడా అందజేస్తామని తెలియజేసుకుంటూ ఎట్టి పరిస్థితులలో ఒక్కరు ఉద్యోగం కూడా పోకుండా అందరి ఉద్యోగాలు కల్పించే విధంగా వారికి మా సంపూర్ణ మద్దతుని తెలియజేస్తున్నామని వారికి ఎటువంటి అన్యాయం జరిగిన మా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు జిఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమాలు చేస్తామని తెలియజేయడం జరుగుతుందన్నారు.

# టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ సభ్యులకు ప్లాట్లు త్వరలో రాజీవ్ స్వగృహలో ప్లాట్ల కేటాయింపులు




**జులై 10 లోగా బ్యాంకులో రెండు లక్షలు డిపాజిట్ చేయండి**

**ఏలూరు శ్రీనివాసరావు విజ్ఞప్తి**

**ఖమ్మం జూన్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల హౌస్ బిల్డింగ్ సొసైటీ సమావేశం టి జి ఓ భవనం లో జిల్లా అధ్యక్షులు కట్ట కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో సొసైటీ కి చిందిన పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ స్వగృహ ప్లాట్స్ అలాట్మెంట్ మిగిలిపోయిన పనినీ ఏ విధంగా చేయాలి హైదరాబాదు స్థాయిలో ఖమ్మం జిల్లాలో గెజిటెడ్ ఉద్యోగాలకు గేటెడ్ కమ్యూనిటీ స్థాయిలో ఈ ఫ్లాట్స్ ని నిర్మించాలని తెలియజేయడం జరిగింది అదేవిధంగా మొత్తం ఫ్లాట్స్ 576 ఫ్లాట్స్ కలిగి ఉన్నవి అందరిలో 1150 ఎస్ ఎఫ్ టి తో 2008 ఫ్లాట్స్ , 1450 ఎస్ ఎఫ్ టి తో 288 ఫ్లాట్స్ ఉన్నాయనీ. ఇప్పటివరకు హౌసింగ్ సొసైటీలో 975 మంది మెంబర్షిప్ తీసుకోవడం జరిగిందనీ, తీసుకున్న సభ్యులు వచ్చే నెల 10వ తారీఖు లోపు ఖమ్మంలోని ఎన్ ఎస్ టి రోడ్ లో ఉన్న ఎస్బిఐ బ్యాంకు లో 2 లక్షల రూపాయలు ఇనిషియల్ గా డిపాజిట్ చేయవలెను అలా చేసిన 576 మందికి మాత్రమే ఫ్లాట్స్ కలిగి ఉంటారని తెలిపారు. 576 ఫ్లాట్స్ వరకే రెండు లక్షల రూపాయల డిపాజిట్ అమోంటు తీసుకోవడం జరుగుతుంది ఆ తీసుకున్న సభ్యులు వారి ఏ ప్లాటు కావాలో తెలియజేస్తే అంతకుమించి ఉంటే లాటరీ ద్వారా ఫ్లాట్స్ అదేవిధంగా అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ అలాట్మెంట్ చేయడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఓ జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయ్ జేఏసీ కన్వీనర్ కస్తాల సత్యనారాయణ, కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఖమ్మం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాస్ రావు, అదేవిధంగా టి జి ఓ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ట్రెజరర్ రమేష్ డైరెక్టర్స్ మహేష్ బాబు సుధారాణి డాక్టర్ సంజయ్ అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులు హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో నూతనంగా టీఎన్జీవో రాష్ట్ర కార్యవర్గంలో ఏకగ్రీవంగా ఎన్నికైన గంగవరపు బాలకృష్ణ జెడ్ జయపాల్ అన్నలకు ఖమ్మం జిల్లా టీజీవో జిల్లా పక్షాన ఘన సన్మానం చేయడం జరిగింది.




## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరుకావాలి

**కొత్తగూడెం, జూన్ 29 – ప్రభాతవార్త:**

జూన్ 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# నేడు జరిగే కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధానం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 29 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వనమా వెంకటేశ్వరరావుల పిలుపుమేరకు ఈ నెల 30వ తేది సోమవారం నాడు ఉదయం 11 గంటలకు జరగనున్న ములకలపల్లి మండలం, పూసుగూడెం గ్రామం దగ్గర గల సీతారామ ప్రాజెక్టు పంపు హౌస్ 2 వద్ద కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను సస్యశ్యామలం చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అమ్మగారి పల్లి వద్ద సీతారామ ప్రాజెక్టును మొదలుపెట్టి 18 వేల కోట్ల రూపాయలతో సుమారు 90 శాతం పనులు పూర్తి చేయడం జరిగిందని 10 శాతం పనులు మిగిలి ఉండగా 2023 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో గత 18 నెలలుగా ఈ యొక్క ప్రాజెక్టు పనులను పట్టించుకోవడం మానేసిందని కానీ గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు ములకలపల్లి మండలంలోని పూసుగూడెం వద్ద నిర్మించిన పంప్ హౌస్ 2 వద్దకు వచ్చి హంగు, ఆర్భాటాలతో సీతారామ ప్రాజెక్టును ప్రారంభించడం ఆ తర్వాత మిగిలిన 10 శాతం పనులను చేయించకపోవడం ఈ ప్రాంత రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉన్నదో అర్థమవుతుందని, అంతేకాకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్మించినటువంటి ఈ ప్రాజెక్టు సాగునీటిని ఈ జిల్లా రైతులకు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వారు ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గాలకు, వారి జిల్లాకు మరియు నల్గొండ జిల్లాకు తరలించకపోవడం బాధాకరమని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎటువంటి సాగునీరు అందుబాటులో లేదని సీతారామ ప్రాజెక్టు నీరు వస్తేనే ఇక్కడి రైతులకు సాగునీరు అందుతుందని ఖమ్మం, నల్గొండ జిల్లాలకు సాగర్ జలాలు అందుబాటులో ఉన్నా గాని భద్రాద్రి జిల్లా నుండి సాగునీరు ఇక్కడ రైతులకు ఇవ్వకుండా తరలించుకుపోవడం బాధాకరమని తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని ఆతరువాతే ఖమ్మం, నల్గొండ జిల్లాలకు తీసుకువెళ్లాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 30వ తేదీన కాంగ్రెస్ పార్టీకి పిండ ప్రధాన కార్యక్రమం అనంతరం జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరియు రైతులు దశల వారీగా తీవ్ర ఆందోళనలు చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, చిర్రా వెంకన్న, ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, సురేష్, కోటా రాంబాబు, బి ఆర్ ఎస్ నాయకులు మునీర్, మెరుపు రమేష్, రాజవరపు మురళి, తంబళ్ల శ్రీనివాస్, రిజ్వాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాలు భేఖాతర్..!

## ¿జూనియర్ కళాశాలలోని పాఠశాల సామగ్రి బయట పెట్టిన సిబ్బంది

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కలశాలలోకి,శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాటశాల ఫర్నిచర్ ను ఇటీవల తరలించగా..మంత్రి ఆదేశాలు భేఖాతరు చేసి..ఫర్నిచర్ ను జూనియర్ కళాశాల వారు బయట పెట్టిన విషయం ఆదివారం వెలుగులోకి రాగా..ఈవిషయమై పలువురు విద్యావేత్తలు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే..అతి పురాతన మెటుపల్లి ప్రభుత్వ పాటశాల శితిలావస్థలో ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఈనెల 22న కరీంనగర్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు విన్నవించగా..జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరలించాలని ఆదేశాలు జారీచేశారు.ఈవిషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 24న మెటుపల్లి లో శితిలావస్థలో ఉన్న పాఠశాలతో పాటు,తరగతుల నిర్వహణ కోసం పక్కనే ఉన్న జూనియర్ కళాశాలను సందర్శించారు.అలాగే కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సైతం మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 27న శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాటశాలని సందర్శించడం జరిగింది.దీంతో పాఠశాల విద్యార్థుల ఫర్నిచర్ జూనియర్ కలశాలలో రెండు గదులలో ఉంచి ఈ నెల 28న తరగతులు సైతం నిర్వహించారు.ఈవిషయమై జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..మా విద్యార్థులకు గదులు సరిపోవని.. ఇంటర్ బోర్డ్ కమిషనర్ అనుమతి లేదని,అందుకే పై అధికారుల మోఖిక ఆదేశాల మేరకు పాఠశాల ఫర్నిచర్ బయట పెట్టామని,పాఠశాల విద్యార్థుల కోసం రెండు రేకుల షెడ్డు గదులు నిర్మించాలని అధికారులు చెప్పారని జూనియర్ కలాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రభాతవార్త తో తెలిపారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధి కారి రాము నాయక్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శిథిలావస్థలో గల పాటశాలని పరిశీలించి..పక్కనే ఉన్న జూనియర్ కళాశాల లో రెండు గదులు వాడుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపామని.. రెండు గదులు వాడుకోవడంతో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని,నూతన పాఠశాల భవనం త్వరితగతిన పూర్తి అవుతుందని తెలిపారు.ఏది ఏమైనా ప్రభుత్వ పాటశాల విద్యార్థుల చదువు వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల పై ఉందని,వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెటుపల్లి డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## ¿ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## ¿తిప్పాపూర్ రాజన్న గోశాలలో 137 జతల కోడెల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షి ంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

## ¿ అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి
## ¿ స్థానిక పోరులో అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి
## ¿ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి,ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందు సాగుతుం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్‌లో సంస్థాగత ఎన్నికల సందర్భంగా ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకు లు,కార్యకర్తల సన్నాహక సమావేశంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగు తుందన్నారు. ఉచితకరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లులాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నా రు.రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,సన్నవడ్ల కు రూ.500 బోనస్,రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమా చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను కొనుగో లు చేయించడం జరిగిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీనాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ప్రతి గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉన్నాడు లే మన కోసం తిరుగుతాడు అనుకుంటారని అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పకుంటే మీకే నష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా నేను గెలవ డానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.పెద్దపల్లి నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ల మినుపాలా ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,తిరుపతి రెడ్డి,గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ల, డైరెక్ట ర్లు సయ్యద్ మస్రత్,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్‌రావు,అరె సంతోష్, మండ లాల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజనవేనా సదయ్య, చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, భూషణవేణి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకుఅండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## ¿సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త:




పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి ్మ, షాదీ ముబారక్ పథకాలు ఉన్నాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వెల్గటూర్ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్మ, షాదీముబారక్ చెక్కులను అలాగే 27 లక్షల 29వేల 500 రూపాయల విలువగల 92 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని ఏ అవసరం వచ్చిన మీ లక్ష ్మణ్ కుమార్ ఎప్పుడు అండగా ఉంటాడని సంతకాల కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని సందర్భంగా వారు తెలిపారు , ఈ కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ,మండల అధికారులు , రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి ఆదేశాలు భేఖాతర్..!

¿జూనియర్ కళాశాలలోని పాఠశాల సామగ్రి బయట పెట్టిన సిబ్బంది

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కలశాలలోకి,శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాటశాల ఫర్నిచర్ ను ఇటీవల తరలించగా..మంత్రి ఆదేశాలు భేఖాతరు చేసి..ఫర్నిచర్ ను జూనియర్ కళాశాల వారు బయట పెట్టిన విషయం ఆదివారం వెలుగులోకి రాగా..ఈవిషయమై పలువురు విద్యావేత్తలు పలురకాలుగా చర్చించుకుంటున్నారు.వివరాల్లోకి వెళితే..అతి పురాతన మెటుపల్లి ప్రభుత్వ పాటశాల శితిలావస్థలో ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఈనెల 22న కరీంనగర్ లో జరిగిన సమీక్షా సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు విన్నవించగా..జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రావు జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు శిథిలావస్థలో ఉన్న పాఠశాల తరలించాలని ఆదేశాలు జారీచేశారు.ఈవిషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రాము నాయక్ మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 24న మెటుపల్లి లో శితిలావస్థలో ఉన్న పాఠశాలతో పాటు,తరగతుల నిర్వహణ కోసం పక్కనే ఉన్న జూనియర్ కళాశాలను సందర్శించారు.అలాగే కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సైతం మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి ఈనెల 27న శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాటశాలని సందర్శించడం జరిగింది.దీంతో పాఠశాల విద్యార్థుల ఫర్నిచర్ జూనియర్ కలశాలలో రెండు గదులలో ఉంచి ఈ నెల 28న తరగతులు సైతం నిర్వహించారు.ఈవిషయమై జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..మా విద్యార్థులకు గదులు సరిపోవని.. ఇంటర్ బోర్డ్ కమిషనర్ అనుమతి లేదని,అందుకే పై అధికారుల మోఖిక ఆదేశాల మేరకు పాఠశాల ఫర్నిచర్ బయట పెట్టామని,పాఠశాల విద్యార్థుల కోసం రెండు రేకుల షెడ్డు గదులు నిర్మించాలని అధికారులు చెప్పారని జూనియర్ కలాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రభాతవార్త తో తెలిపారు.అలాగే జిల్లా విద్యాశాఖ అధి కారి రాము నాయక్ ను ప్రభాతవార్త వివరణ కోరగా..జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు శిథిలావస్థలో గల పాటశాలని పరిశీలించి..పక్కనే ఉన్న జూనియర్ కళాశాల లో రెండు గదులు వాడుకోవాలని పాఠశాల సిబ్బందికి తెలిపామని.. రెండు గదులు వాడుకోవడంతో జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని,నూతన పాఠశాల భవనం త్వరితగతిన పూర్తి అవుతుందని తెలిపారు.ఏది ఏమైనా ప్రభుత్వ పాటశాల విద్యార్థుల చదువు వృధా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల పై ఉందని,వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెటుపల్లి డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

¿ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

¿తిప్పాపూర్ రాజన్న గోశాలలో 137 జతల కోడెల పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:





కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.శుక్రవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 137 జతల కోడెలను 274 జీవాలను అధికారులు రైతులకు ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పక్కాగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షి ంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఓ రాధాభాయి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కృష్ణ రెడ్డి, పశు వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా ముందు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

¿ అభివృద్ధి సంక్షేమ పథకాలపై గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి

¿ స్థానిక పోరులో అభ్యర్థుల గెలుపు కోసం పని చేయాలి

¿ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

పెద్దపల్లి,ప్రభాతవార్త:



అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం గా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముందు సాగుతుం దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్స్‌లో సంస్థాగత ఎన్నికల సందర్భంగా ఆదివారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకు లు,కార్యకర్తల సన్నాహక సమావేశంలో జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,సంగీతం శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సంక్షేమ పథకాలను అమలుచేయడం జరుగు తుందన్నారు. ఉచితకరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లులాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నా రు.రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,సన్నవడ్ల కు రూ.500 బోనస్,రైతు భరోసా ద్వారా రైతుల ఖాతాల్లో జమా చేసిన గొప్ప ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటప్రకారం వడ్ల కట్టింగ్ లేకుండా తడిచిన,రంగు మారిన వడ్లను కొనుగో లు చేయించడం జరిగిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీనాయకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామాలలో ఉండే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు.ప్రతి గడపకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని, కొన్ని గ్రామాలలో ఇప్పటికి కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ఉన్నాడు లే మన కోసం తిరుగుతాడు అనుకుంటారని అన్నారు. అలాంటి ఆలోచన మంచిది కాదన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పథకాలపై నోరు విప్పకుంటే మీకే నష్టం జరుగుతుందన్నారు. ఎన్నికల ఎప్పుడూ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పథకాలతో ధైర్యంగా వెళ్ళి ఓటు అడగాలిని అప్పుడే గెలుస్తారన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రజలకు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని సూచించారు. ఎమ్మెల్యేగా నేను గెలవ డానికి ఎంత కష్టపడ్డారో మీరు గెలిస్తే ఎక్కువ సంతోషం నాకే ఉంటుందని తెలిపారు.మీ గెలుపు కోసం నా శాయశక్తుల కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.పెద్దపల్లి నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలను గెలవాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మార్కెట్ చైర్మన్ల మినుపాలా ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్,తిరుపతి రెడ్డి,గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ల, డైరెక్ట ర్లు సయ్యద్ మస్రత్,బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక్ దామోదర్‌రావు,అరె సంతోష్, మండ లాల అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, గజనవేనా సదయ్య, చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్, కడారి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, భూషణవేణి సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడపడుచులకుఅండగా కాంగ్రెస్ ప్రభుత్వం

¿సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి ప్రభాతవార్త:



పేదింటి ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి ్ర, షాదీ ముబారక్ పథకాలు ఉన్నాయని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఉమ్మడి వెల్గటూర్ మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన 54 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్ర, షాదీముబారక్ చెక్కులను అలాగే 27 లక్షల 29వేల 500 రూపాయల విలువగల 92 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ,తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్ మణ్ కుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపడుచులకు మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని ఏ అవసరం వచ్చిన మీ లక్ష్ మణ్ కుమార్ ఎప్పుడు అండగా ఉంటాడని సంతకాల కోసం ఎక్కడికి వెళ్లాల్సిన అవసరం లేదని ఎప్పుడు మీకు అందుబాటులో ఉంటానని సందర్భంగా వారు తెలిపారు , ఈ కార్యక్రమంలో. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి ,మండల అధికారులు , రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, గెల్లు శ్రీనివాస్, గాజుల విజయ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిసగోని సత్యం గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు శుభవార్త చెప్పిన కేంద్రం

**2 లేన్ల హైవేలు ఇక 4 లేన్లుగా విస్తరణ**

**3 సిటీలకు బైపాస్ రోడ్లతో**

**పాటు ఆర్ఓబీలు**

**భూపాలపల్లి జిల్లాకు**

**920 కోట్లు కేటాయింపు**

*భూపాలపల్లి, జూన్ 29, ప్రభాతవార్త*

తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కేంద్రం భారీగా నిధులు కేటాయించింది. 202526 వార్షిక ప్రణాళికలో భాగంగా రూ.4,872 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో 311 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇందులో బైపాస్ రోడ్లు, రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం, రెండు లేన్ల నుంచి రోడ్లను నాలుగు లేన్లుగా విస్తరించడం వంటి 30 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో రవాణా వ్యవస్థ మరింత మెరుగు పడుతుంది. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక సదుపాయాల బలోపేతానికి, రహదారుల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర ఉపరితల రవాణా శాఖ (మోర్త్) తమ 202526 వార్షిక కార్యాచరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణకు రూ.4,872 కోట్ల భారీ నిధులు కేటాయించింది. ఈ నిధులతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 311 కిలోమీటర్ల మేర రోడ్ల విస్తరణ పనులు చేపట్టనున్నారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి దోహదపడుతుంది. ఇటీవల మిజోరంలో జరిగిన అన్ని రాష్ట్రాల ఆర్ అండ్ బి (రోడ్లు భవనాలు), మోర్త్ రీజనల్ అధికారుల సమావేశంలో కేంద్రం ఈ నిధుల కేటాయింపు వివరాలను, ప్రాజెక్టుల జాబితాను ప్రకటించింది. ప్రస్తుతం మోర్త్ ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదికలు (డీశిళి) కోసం టెండర్లను ఆహ్వానించే ప్రక్రియలో ఉంది. మూడు నెలల్లోపు ఈ డీపీఆర్‌లు సిద్ధమైన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం వాటిని కేంద్రానికి సమర్పిస్తుంది. అప్పుడే కేంద్రం నిధులను విడుదల చేస్తుందని అధికారులు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రహదారుల విస్తరణ, మరమ్మతులు, బైపాస్ రోడ్ల నిర్మాణాల కోసం తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి రూ.17,310.25 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. అయితే కేంద్రం ప్రస్తుతానికి రూ.4,872 కోట్ల నిధులనే మంజూరు చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన 202526 యాక్షన్ ప్లాన్ రిపోర్టులో రోడ్ల విస్తరణ, బైపాస్ రోడ్లు, రైల్వే అండర్ బ్రిడ్జిలు (ళిగీతీ), రోడ్ సేఫ్టీ పనులు వంటి పలు కీలక అంశాలు ఉన్నాయి. ఈ నిధులు రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం ప్రధాన కేంద్రాలతో అనుసంధానించడానికి తోడ్పడతాయి, తద్వారా ఆర్థికేంద్రం మంజూరు చేసిన కొన్ని ముఖ్యమైన ప్రాజెక్టులు ఇవి..మహబూబ్ నగర్ బైపాస్ (11 కి.మీ) కోసం రూ.550 కోట్లు. హుజూర్ నగర్ బైపాస్ (7 కి.మీ) కోసం రూ.180 కోట్లు. భూపాలపల్లి బైపాస్ (22 కి.మీ) కోసం రూ.500 కోట్లు. ఖానాపూర్ బైపాస్, చెలగల్ హైవే రెండు లేన్ల విస్తరణ (54 కి.మీ) కోసం రూ.750 కోట్లు. దుద్దెడ నుండి సిరిసిల్ల వరకు రెండు లేన్ల నుండి నాలుగు లేన్ల విస్తరణ (54 కి.మీ) కోసం రూ.1,150 కోట్లు. మద్నూర్, బోధన్ హైవే విస్తరణ (39 కి.మీ) కోసం రూ.634 కోట్లు. హైదరాబాద్ భూపాలపల్లి హైవేలో బ్రిడ్జి నిర్మాణం (1 కి.మీ) కోసం రూ.150 కోట్లు. హైదరాబాద్ శ్రీశైలం హైవే విస్తరణ (6 కి.మీ) కోసం రూ.100 కోట్లు. హైదరాబాద్ భూపాలపల్లి హైవే విస్తరణ (35 కి.మీ) కోసం రూ.270 కోట్లు. ఈ ప్రాజెక్టుల పూర్తితో తెలంగాణలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడటంతో పాటు, ప్రమాదాల నివారణకు కూడా తోడ్పడుతుంది. రోడ్ల నాణ్యత పెరగడం వల్ల ప్రయాణ ఖర్చులు తగ్గి, ఆర్థిక వ్యవస్థకు మేలు జరుగుతుందని అంచనా. ఈ కేటాయింపుల్లో మొత్తం 30 ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో మూడు ప్రధాన నగరాలకు బైపాస్ రోడ్ల నిర్మాణం, రవాణా సౌలభ్యాన్ని మెరుగుపరిచేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జిల (ళివీతీ) నిర్మాణం, అలాగే ప్రస్తుతమున్న రెండు లేన్ల హైవేలను నాలుగు లేన్లుగా విస్తరించడం వంటివి ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు రాష్ట్రంలో రవాణా వ్యవస్థను గణనీయంగా మెరుగుపరుస్తాయి, ప్రయాణ సమయాన్ని తగ్గిస్తాయి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిస్తాయిఇటీవల మిజోరంలో జరిగిన అన్ని రాష్ట్రాల ఆర్ అండ్ బి (రోడ్లు భవనాలు), మోర్త్ రీజనల్ అధికారుల సమావేశంలో కేంద్రం ఈ నిధుల కేటాయింపు వివరాలను, ప్రాజెక్టుల జాబితాను ప్రకటించింది. ప్రస్తుతం మోర్త్ ఈ ప్రాజెక్టులకు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదికలు (దీశిళి) కోసం టెండర్లను ఆహ్వానించే ప్రక్రియలో ఉంది. మూడు నెలల్లోపు ఈ డీపీఆర్‌లు సిద్ధమైన తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం వాటిని కేంద్రానికి సమర్పిస్తుంది. అప్పుడే కేంద్రం నిధులను విడుదల చేస్తుందని అధికారులు వివరించారు. భూపాలపల్లి జిల్లాకు ప్రయోజనం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు అత్యధికంగా ప్రయోజనం చేకూరానున్నది. భూపాలపల్లి బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూపాయలు 500 కోట్లు, హైవేలో బ్రిడ్జి నిర్మాణం కు 150 కోట్లు, అదేవిధంగా భూపాలపల్లి జిల్లాకు హైవే విస్తరణలో భాగంగా 270 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ కేటాయింపు పట్ల భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు.

# ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయం

**నగర మేయర్ శ్రీమతి**

**గుండు సుధారాణి**

**వరంగల్ (పశ్చిమ)శాసన**

**సభ్యులు నాయిని**

**ఫుడ్ ఫెస్టివల్ ను ప్రారంభించిన**

**శాసనసభ్యులు మేయర్ కూడా**

**చైర్మెన్ కమిషనర్**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు అభినందనీయమని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ భద్రకాళి బండ్ లో ఏర్పాటుచేసిన స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ (వీధి ఆహార విక్రయాదారుల వంట కళల ప్రదర్శన, అమ్మకం) ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి నగర మేయర్ గుండు సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ లో భాగం గా వందరోజుల ప్రణాళిక అమలు కార్యక్రమంలో భాగంగా జూన్ 2 న ప్రారంభించడం జరిగిందని జీ డబ్ల్యు ఎం సి ఆధ్వర్యంలో వరంగల్( పశ్చిమ) నియోజక వర్గ పరిధి లో భద్రకాళి బండ్ పైన ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం విజయవంతం గా ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని మహిళా సంఘం సభ్యుల ద్వారా పిండి వంటకాలను తయారీ ద్వారా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం జరిగిందని తొలిసారిగా భద్రకాళి బండ్ పైన తదుపరి ఖిలా వరంగల్, ఎనుమాముల ప్రాంతంలో కూడా ఫెస్టివల్ ఏర్పాటు చేయడం 100 రోజులలో మూడు వివిధ ప్రాంతాల్లో మెప్మా ద్వారా కార్యక్ర మాల్ని చేపట్టడం జరుగుతుందని మేయర్ అన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఇందుకోసం నగరవ్యాప్తంగా మూడు వివిధ ప్రాంతాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మహిళల పేరు పై ఇవ్వడం జరుగుతుందని పిండి వంటల ఏర్పాటు ద్వారా ఫెస్టివల్ కళకళలాడుతుందని, ప్రజా ప్రతినిధులు అధికారులు కార్పొరేటర్లు అందరూ సహకరించి మిగతా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే ఫుడ్ ఫెస్టివలను విజయవంతం చేసి ప్రోత్సహించాలని అన్నారు



## ఎసిపి స్థానంలో ఎ.ఎస్.పి

**రాత్రికి రాత్రే ఎసిపి బదిలీపై భిన్నాభిప్రాయాలు**

**ఉత్తర్వులు రావడంతో ఏకకాలంలో భాధ్యతలు**

**మంత్రి కోరారికి గడ్డుకాలం రానుందా**

**స్వపక్షంలో విపక్షాలదే పై చేయి కానుందా**

**పోలీసు శాఖనుండే మార్పులు ఆరంభమా**

**తూర్పు అధికారపార్టీ నేతల్లో గంధర గోళం**

*వరంగల్ క్రైం జూన్ 29 ప్రభాతవార్త*



వరంగల్ డివిజన్ పరిధిలో ఏసీపిని స్థానచలనం చేసి అదే స్థానంలో ఏ ఎస్ పి క్యాడర్ అధికారిని నియమించడం రాజకీయంగా సామాజికంగా చర్చ నీయాంశంగా మారింది. ఒక ఐపీఎస్ అధికారిని డివిజన్ పరిధి అధికారిగా నియమించడం పోలీస్ శాఖలో అరుదుగా జరుగుతుందని పోలీస్ వర్గాల్లో నగర ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గత ఏడాదిగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి కొండా సురేఖ దంపతుల వర్సెస్ స్వపక్ష కాంగ్రెస్ నేతలతో మాటల యుద్ధం కొనసాగుతోంది. కొండా దంపతులు ఒకవైపు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యే ఎమ్మెల్సీ పార్టీ ముఖ్య నేతలు మరోవైపుగా వర్గ రాజకీయం రాజుకుంటుంది. ఈ క్రమంలో కొండా దంపతుల వ్యవహార శైలి పార్టీ రాష్ట్ర అధిష్టానానికి తలనొప్పిగా మారుతుందని స్వపక్షంలోని విపక్ష నేతలు ఫిర్యాదులు చేశారు. గత కొన్ని నెలలుగా అధికార పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు ఎమ్మెల్యేలపై ఇతర నేతలపై ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ నష్టం వాటిల్లుతుందని బహిరంగంగానే వాదోప వాదనలు తారాస్థాయికి చేరాయి. గత నాలుగు రోజుల క్రితం రాష్ట్ర అధిష్టానం మేరకు క్రమశిక్షణ కమిటీ కొండా దంపతులకు నోటీసులు జారీ చేయడం కొండా దంపతులకు సవాలుగా మారింది. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరైన కొండ మురళీధర్ రావు అడిగిన ప్రశ్న దాటేయడం కమిషన్ కమిటీ మరో నోటీసు జారీ చేయడం ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలో సంచలనంకు చోటు చేసుకుంది. ఇదే అదునుగా వరంగల్ డివిజన్ ఏసీపి అధికారిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు తీసుకున్న అధికారి అదే రోజు బాధ్యతలు స్వీకరించడంపై జిల్లా రాజకీయాల్లో గందరగోళంగా మారింది. జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు ఉమ్మడి జిల్లా నేతలు మమ్మల్ని టార్గెట్ చేశారని కొండా దంపతుల వాదనలకు ఐపిఎస్ స్థాయి అధికారి నియామకం బలాన్ని చేకూర్చింది. ఒకవేళ స్వపక్షంలోని విపక్ష నేతలది పైచేయిగా మారితే కొండా వర్గీయులకు గడ్డుకాలంగా మారే అవకాశం ఉందని పార్టీలోని కొందరు శ్రేణులు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనా వరంగల్ తూర్పు నియోజకవర్గం కేంద్రంగా కొండా దంపతుల రాజకీయ వ్యూహం స్వపక్ష విపక్ష ప్రతిపక్షాలకు హాట్ టాపిక్ గా మారింది.

## ఆదివాసీలు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాలి

**మాజీ ఎంపీ మీడియం బాబురావు**

*ప్రభాతవార్త ఏటూరు నాగారం ;*




ఉద్యమాల ద్వారానే ఆదివాసుల హక్కులు సాధించుకోవచ్చు అని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ మి డియం బాబురావు అన్నారు .తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు అధ్యక్షతన జీవో ఎంఎస్ నెంబర్ 03, ప్రత్యామ్నాయం మరియు ఎస్టీల వర్గీకరణ ఆవశ్యకత అనే అంశాలపై ఆదివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ మీడియం బాబురావు గారు హాజరై మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ని అన్ని ఉద్యోగాలు షెడ్యూల్ ఏరియాలో ఉన్న ఆదివాసులకు మాత్రమే ఇవ్వాలని , ఇదిఅమలు జరగాలంటే ఉద్యమాల ద్వారానే సాధ్యమని అన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 3 ని సుప్రీం కోర్ట్ మైదాన ప్రాంత ప్రజలతో సమానంగా చూస్తూ షెడ్యూల్ ఏరియాలో ఉన్న వాళ్లతో పోలుస్తూ కొట్టివేయడం సరైనది కాదు , జీవో ఎంఎస్ నెంబర్ 3కి ప్రత్యామ్నాయంగా చేస్తూ 5వ షెడ్యూల్ ఏరియాలో అన్ని ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు ఇవ్వాలని, రిజర్వేషన్ అమలు చేయాలని ,ఇది జరగాలంటే ఆదివాసులు ఐక్యంగా ఉద్యమం చేయాలన్నారు. ఎస్టీల వర్గీకరణ జరిగితే లాభనష్టాలపై అందరూ ఆలోచన చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధి ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పొడెం సమ్మయ్య, రెడ్డి వాసుదేవ రెడ్డి, జిల్లా నాయకులు వెంకటస్వామి, కొండ చెంచయ్య ఏటీఎం జిల్లా అధ్యక్షులు మహిపతి సంతోష్, డిటిఎఫ్ నాయకులు రేగ నరేంద్ర కుమార్, టి డబ్ల్యూ టి యు నాయకులు పొడెం కృష్ణ ప్రసాద్, తుడుందబ్బా నాయకులు పొడెం బాబు, పాల్గొన్నారు.